పక్కా తెలుగు

ప్రభాత కిరణం
సత్యానికి వారధి

PRJI REGD NO. TGTEL/26/A4986

5 DOTS NETWORK

మేడ్చల్--మల్కాజిగిరి మంగళవారం 03-11-2026 సంపుటి : 01, సంచిక : 141 పేజీలు : 08 వెల రూ./-4 www.prabhathakiranam.com

Medchal malkajigiri volume:01, issue:141, pages:08 price : Rs./-4 Friday - 20-11-2026 Circulated to Telangana, published from medchal malkajigiri

తెలంగాణ అభివృద్ధికి
కేంద్రం సహకరించాలి

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- రాష్ట్రంలో మూడు జోన్లుగా అభివృద్ధి ప్రణాళికలు
- నగరాలు, గ్రామాలు, పారిశ్రామిక కారిడార్లకు రోడ్డు అనుసంధానం
- రూ.వేల కోట్లతో 8 వేల పడకల ఆస్పత్రుల నిర్మాణం
- 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి


2లో

సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ హైటెక్స్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సును ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో కలిసి ప్రారంభించారు. ఈ సదస్సులో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , ఎంపీలు ఈటల రాజేందర్ , డీకే అరుణ , రఘునందన్ రావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ భద్రత, జాతీయ ప్రాధాన్యతలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమం వంటి విషయాల్లో రాజకీయాలకు తావు లేకుండా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేసి మిగిలిన సమయం దేశాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. తెలంగాణలో చేపట్టాల్సిన రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే అనేక సందర్భాల్లో అందించామని గుర్తుచేస్తూ వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ గారికి విజ్ఞప్తి చేశారు. "వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సైతం స్పష్టమైన విధానాలతో ముందుకు వెళుతోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ తనవంతుగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. కేంద్రం కూడా తనవంతుగా రాష్ట్రానికి సహకారం అందించాలి. అందుకోసం తెలంగాణను మూడు

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

- తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూత
- హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయిందంటూ కేసీఆర్ ఆవేదన



మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన - మిగతా 2 లో

సాగు బాగుంటేనే సుభిక్ష తెలంగాణ!

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి
- వ్యవసాయ రంగ ప్రముఖులకు 'ఇందిరా గాంధీ కృషి రత్న' పురస్కారాలు
- శాస్త్రవేత్తలు, పాత్రికేయుడు, రైతులకు అవార్డుల ప్రదానం
- వ్యవసాయాభివృద్ధిలో ఇందిరాగాంధీ సేవలపై రూపొందించిన పుస్తకావిష్కరణ


2 లో..

టాక్స్ తగ్గించాం మరి జీతాలు పెంచారా?

- భారత పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోదీ సూటి ప్రశ్న!
- ఫిక్కీ సదస్సులో పారిశ్రామిక దిగ్గజాలను ప్రశ్నించిన ప్రధాని మోదీ
- సంస్కరణల ద్వారా ఎన్ని ఉద్యోగాలు సృష్టించారో చూపాలని సూచన
- ఉద్యోగుల వేతనాలను ఎంత పెంచారో పరిశ్రమలు నిరూపించుకోవాలని వెల్లడి
- దేశీయ వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యత ఇవ్వాలని ఆదేశం
- ఫార్మా ఏపీఐలు, స్టీల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గించాలని పిలుపు


2లో

కార్పొరేట్ పన్నుల తగ్గింపు, పలు ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వం ఇచ్చిన రాయితీలతో పరిశ్రమలు ఎంతమందికి కొత్తగా ఉపాధి కల్పించాయి? ఉద్యోగుల వేతనాలను ఎంతమేర పెంచాయి? అంటూ భారత పారిశ్రామిక రంగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సూటిగా ప్రశ్నించారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పన్నుల తగ్గింపు, నిబంధనల సరళీకరణ, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వంటి ఎన్నో చర్యలు తీసుకుందని ప్రధాని గుర్తుచేశారు. ఆ ఫలాలను ఉద్యోగాల సృష్టి, మెరుగైన వేతనాల రూపంలో ప్రజలకు అందించాల్సిన బాధ్యత పరిశ్రమలపైనే ఉందని స్పష్టం చేశారు. దేశ సర్వతోముఖాభివృద్ధి కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, పారిశ్రామికవేత్తలు సైతం ఈ ప్రగతి ప్రయాణంలో సమాన భాగస్వాములు కావాలని మోదీ

మొదటి భర్త కుటుంబ ఆస్తిలో రెండో వివాహం పిల్లలకు వాటా



- రెండో పెళ్లి ద్వారా జన్మించిన పిల్లలకూ తల్లి పేరిట ఉన్న ఆస్తిలో వారసత్వ హక్కు ఉంటుంది: సుప్రీంకోర్టు
- మహిళకు సంపూర్ణ యాజమాన్య హక్కులుంటే ఆమె వారసులకే ఆస్తి దక్కుతుందని స్పష్టత
- హిందూ వారసత్వ చట్టం సెక్షన్ 14(1) ప్రకారం పరిమిత హక్కులు సంపూర్ణంగా మారుతాయని వెల్లడి

మొదటి భర్త కుటుంబం ద్వారా సంక్రమించిన ఆస్తిపై హిందూ మహిళకు సంపూర్ణ యాజమాన్య హక్కులు లభిస్తే, - మిగతా 2 లో

బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస.. మహమ్మద్ యూనస్ ఇంటికి నిప్పు


2 లో..

- అవామీ లీగ్ బంద్ పిలుపుతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తత
- ఢాకాలో పలుచోట్ల బాంబు పేలుళ్లు.. 565 మంది అరెస్ట్
- అవామీ లీగ్‌ను ఉగ్రవాద సంస్థగా అభివర్ణించిన బంగ్లా ప్రధాని

నిషేధిత అవామీ లీగ్ పార్టీ (షేక్ హసీనా పార్టీ) దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో తీవ్ర హింస చెలరేగింది. పలు ప్రాంతాల్లో - మిగతా 2 లో

శబరిమల యాత్రకు వచ్చే ఏపీ, తెలంగాణ భక్తులకు కేరళ ప్రభుత్వం, ఆలయ బోర్డు కీలక విన్నపం



వివరాలు 2లో..

- పంబా నదిలో వస్త్రాలు వదలొద్దని కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ బోర్డు విన్నపం
- వస్త్రాలు వదిలేయడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతోందని ఆందోళన
- ఈ విషయంలో భక్తులను చైతన్యపరచాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు లేఖ

శబరిమల యాత్రకు వెళ్లే ఆంధ్రప్రదేశ్,

మూడు ప్రాంతాల ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి బ్లూప్రింట్

- విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ అభివృద్ధి
- గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి
- క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి రాజధాని
- సూర్యలంక, గండికోట ప్రాంతాలకు టూరిజం మాస్టర్ ప్లాన్


2లో

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఆర్థిక ప్రాంతాల (ఎకనామిక్ రీజియన్స్) ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి అసలైన బ్లూప్రింట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో ఈ మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి బ్లూప్రింట్లపై సీఎం ఉన్నతస్థాయి - మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

ప్రజల సొమ్ముతో ఢిల్లీ నేతల జల్సా!

మొదటిపేజీ తరువాయి - చేశారన్న ఆరోపణలు ఇంకా ప్రజల మదిలో మరువలేదు.

తెలంగాణకు వచ్చిన పెట్టుబడి ఎంత? వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? ప్రభుత్వం ఇప్పటివరకు లెక్క చెప్పలేదు. కానీ ఖర్చు మాత్రం కోట్లలోనే. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలే ఈ సమ్మిట్‌కు ఆసక్తి చూపించలేదు. సొంత పార్టీ రాష్ట్రాలే దూరంగా ఉన్న సమ్మిట్‌ను తెలంగాణ ప్రజల డబ్బుతో ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాహుల్ గాంధీ మెప్పు కోసమే రేవంత్ రెడ్డి మళ్లీ భారత్ సమ్మిట్ నిర్వహణకు అత్యుత్సాహం చూపుతున్నారన్న విమర్శలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

ఎల్‌నినోతో ప్రజలు గాలికి.. మంత్రులు జల్సాలో!

ఒకవైపు ఎల్‌నినో పరిస్థితులతో రైతులు, ప్రజలు అల్లాడుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయని, తాగునీటి ఇబ్బందులు వస్తున్నాయని గ్రామాల్లో ఆందోళన నెలకొంది. అలాంటి సమయంలో ప్రజలను గాలికి వదిలేసి మంత్రులు భారత్ సమ్మిట్ ఏర్పాట్లలో మునిగిపోవడం దారుణమని విపక్షాలు మండిపడుతున్నాయి. ఇదే భారత్ సమ్మిట్ ద్వారా గ్లోబల్ సమ్మిట్ ప్రచారం చేస్తామంటూ గారడీ చేస్తున్నారని, నిజానికి ఇది తెలంగాణ అభివృద్ధి కోసం కాదు.. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమేనని ఆరోపిస్తున్నారు.

ప్రజలు అడుగుతున్న ప్రశ్న:

ఈ రూ.50 కోట్లు ప్రజల కోసమా? లేక ఢిల్లీ నేతల రాజభోగాల కోసమా? ఈ డబ్బుతో ఎన్ని గ్రామాల్లో తాగునీరు ఇవ్వొచ్చు? ఎంతమంది రైతులకు చేయూత ఇవ్వొచ్చు? ఎన్ని పాఠశాలలు బాగుచేయొచ్చు? ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దీపావళికి టపాసులు కాలిస్తే తప్పేంటి?

మొదటిపేజీ తరువాయి - ఒక్క రోజు పండుగను ఆనందంగా జరుపుకొంటే కాలుష్యం పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఏంటని ప్రశ్నించారు. కాలుష్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అది కొంతకాలానికి తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు. ధనత్రయోదశి, దీపావళి సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడం సంతోషంగా ఉందని యోగి అన్నారు. అయోధ్యలో తాను కూడా దీపావళి వేడుకల్లో పాల్గొని బాణసంచా కాల్చినట్లు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పండుగలపై ఆంక్షలు విధించడాన్ని ప్రోత్సహించలేదని, ప్రజలు స్వేచ్ఛగా వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటోందని చెప్పారు. వ్యవస్థ మొత్తాన్ని అవినీతి పనులతో కలుషితం చేసేవారిని ఎవరూ ప్రశ్నించరని, ప్రజలు ఒక్కరోజు టపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటే మాత్రం వెంటనే కాలుష్యం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఇతరులు పండుగలు జరుపుకొంటూ ఆనందంగా ఉన్నప్పుడే కొందరికి కాలుష్యం గుర్తుకొస్తోందని వ్యాఖ్యానించారు. దీపావళికి ముందు దేశంలోని పలు నగరాల్లో గాలి నాణ్యత క్షీణించింది. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నవంబర్ 9న ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 371గా నమోదైంది. 2021 తర్వాత ఇదే అత్యంత అధ్వాన స్థాయి. పలు పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ 400 దాటడంతో గాలి నాణ్యత తీవ్ర కేటగిరీలోకి వెళ్లింది. ప్రస్తుతం పరిస్థితి కొంత మెరుగుపడి 'పూర్' స్థాయికి చేరింది.

మూడు ప్రాంతాల ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి బ్లూప్రింట్

సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గుర్తించిన పెట్టుబడులను క్షేత్రస్థాయిలో వాస్తవరూపంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కేవలం పరిశ్రమల రాక, పెట్టుబడుల ఆకర్షణ మాత్రమే అభివృద్ధి కాదని, వాటి ద్వారా ప్రజల ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అసలైన పురోగతి అని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయాన్ని పెంచేలా అధికార యంత్రాంగం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ

విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలో యాంకర్ ప్రాజెక్టుగా చేపడుతున్న ప్రాంతానికి 'విశాఖ బే-టెక్ సిటీ'గా నామకరణం చేశారు. గతంలో హైదరాబాద్‌లో సైబరాబాద్‌ను నిర్మించిన విధంగానే, విశాఖకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో బే-టెక్ సిటీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నగర మేయర్‌కు వీఈఆర్ స్టీరింగ్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ఈ రీజియన్‌లో 167 ప్రాజెక్టులకు గానూ ఇప్పటికే 64 ప్రాజెక్టులు అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. విజయనగరం, అనకాపల్లి వైపు వేగంగా విస్తరిస్తున్న దృష్ట్యా ముందస్తుగానే ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేయాలని చెప్పారు. భూ లభ్యత తక్కువగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల్లో పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ సమన్వయంతో ప్రత్యేక ల్యాండ్ పాలసీ తీసుకురావాలని ఆదేశించారు. ఏడాదిలోగా విశాఖలో కన్వెన్షన్ సెంటర్ పూర్తి చేసి, తదుపరి సీఐఐ భాగస్వామ్య సదస్సును అక్కడే నిర్వహించాలని నిర్దేశించారు.

సెమీకండక్టర్ల డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి

తిరుపతి ఆర్థిక ప్రాంతాన్ని గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, రోబోటిక్స్, డ్రోన్ల రంగాలకు అవసరమైన ఆర్ అండ్ డీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి క్లస్టర్లను బలోపేతం చేయడంతో పాటు ఈ రీజియన్‌లోని 16 పట్టణాలను పారిశ్రామిక నగరాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తిరుపతి ప్రాంతానికి ఇప్పటికే రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో రూ.5.70 లక్షల కోట్లు కేవలం గ్రీన్ ఎనర్జీ రంగంలోనే నమోదయ్యాయని వివరించారు. రేర్ ఎర్త్ మినరల్స్ వినియోగానికి సంబంధించి ప్రత్యేక మాగ్నెటిక్ క్లస్టర్, మూడేళ్ల లక్ష్యంతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

క్వాంటం హబ్‌గా అమరావతి

అమరావతి ప్రాంతంలో ఆక్వా, కోకో, పామాయిల్ రంగాలు ప్రధాన ఆర్థిక చోదక శక్తులుగా ఉన్నాయని, ప్రస్తుతం రూ.4.65 లక్షల కోట్ల విలువైన 48 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతిని భవిష్యత్ 'క్వాంటం కారిడార్'గా, క్వాంటం వ్యాలీ, క్వాంటం మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల అనుసంధానంతో పాటు అమరావతి ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణం ఈ ప్రాంత పురోగతికి కీలకంగా మారుతాయని పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఈల అనుసంధానం - నాలెడ్జ్ పార్టనర్లు

భారీ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, సేవలు అందించేలా ఎంఎస్ఎంఈలను పెద్ద పరిశ్రమలతో అనుసంధానించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి పారిశ్రామిక క్లస్టర్ వద్ద విద్య, వైద్యం, నివాస సదుపాయాలతో కూడిన పూర్తి ఎకోసిస్టమ్‌ను నిర్మించాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాల నుంచి విలువైన పదార్థాలను రీసైక్లింగ్ చేసే నూతన సాంకేతికతలపై దృష్టి పెట్టాలన్నారు. మూడు ఆర్థిక ప్రాంతాలకు ఐఐటీ తిరుపతి, బిట్స్ పిలానీ వంటి ప్రముఖ విద్యాసంస్థలను నాలెడ్జ్ పార్టనర్లుగా నియమించుకోవాలని, పాన్-ఐఐటీ నిపుణుల సేవలను అందిపుచ్చుకోవాలని చెప్పారు.

పర్యాటకానికి మాస్టర్ ప్లాన్

రాష్ట్రంలో పర్యాటకాన్ని లాభదాయక ఆర్థిక వనరుగా మార్చాలని సీఎం పిలుపునిచ్చారు. అరకు, లంబసింగి ప్రాంతాలకు రహదారులు, మౌలిక వసతులు మెరుగుపరచాలని, సీఐఐ సదస్సు ప్రతినిధులను అక్కడికి తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సూర్యలంక, గండికోట పర్యాటక ప్రాంతాలకు సమగ్ర మాస్టర్ ప్లాన్లు రూపొందించాలని, సూర్యలంకను వెంటనే నోటిఫై చేయాలని ఆదేశించారు. ఓడరేవు, చినగంజాం, నిజాంపట్నం, దిండి తీర ప్రాంతాలను పర్యావరణహిత బీచ్ రిసార్టులుగా తీర్చిదిద్దాలన్నారు. అమరావతి-నాగార్జునకొండలను అనుసంధానిస్తూ బౌద్ధ సర్క్యూట్, శ్రీశైలం తదితర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వ సిటీ ఎకనమిక్ రీజియన్ స్కీం కింద ప్రతిపాదించిన రూ.9,180 కోట్ల విలువైన 60 ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో విశాఖ, తిరుపతి, అమరావతి ఎకనమిక్ రీజియన్ల సీఈఓలు యువరాజ్, ముఖేష్ కుమార్ మీనా, సురేష్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శబరిమల యాత్రకు వచ్చే ఏపీ, తెలంగాణ భక్తులకు కేరళ ప్రభుత్వం, ఆలయ బోర్డు కీలక విన్నపం

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రాష్ట్రాల అయ్యప్ప భక్తులకు కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) కీలక విజ్ఞప్తి చేశాయి. పవిత్రమైన పంబా నదిలో స్నానమాచరించిన అనంతరం భక్తులు తమ దుస్తులను నదిలోనే వదిలివేయవద్దని కోరాయి. ఈ విషయమై భక్తులలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరుతూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు (సీఎస్) బోర్డు అధికారికంగా లేఖలు రాసింది. వార్షిక మండల-మకరవిళక్కు యాత్ర ప్రారంభమైన నేపథ్యంలో, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. పంబా నదిలో స్నానం చేసిన తర్వాత భక్తులు తాము ధరించిన సంప్రదాయ దుస్తులను నదిలోనే విడిచిపెడుతుండటంతో తీవ్రమైన నదీ కాలుష్యం ఏర్పడుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. "పంబా నదిలో దుస్తులు వదిలేయాలనే నిబంధన ఏ శాస్త్రంలోనూ, అయ్యప్ప పూజా విధానంలోనూ లేదు" అని దేవస్థానం బోర్డు స్పష్టం చేసింది. కొందరు గురుస్వాములు చెప్పే మాటలు విని భక్తులు ఇలా చేస్తున్నారని, దీనివల్ల పవిత్రమైన నదిలో వైరస్‌లు వ్యాపించి నీరు కలుషితమవుతోందని బోర్డు ప్రతినిధులు పేర్కొన్నారు. భక్తులు విడిచిపెట్టే దుస్తులు వందల ట్రక్కుల కొద్దీ పేరుకుపోతున్నాయని, వాటిని తొలగించడం పారిశుద్ధ్య సిబ్బందికి పెను భారంగా మారుతోందని వివరించారు. ఈ ఏడాది శబరిమల యాత్రను 'క్లీన్ శబరిమల, పవిత్ర శబరిమల' అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంబా నది పవిత్రతను, పర్యావరణాన్ని కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ ప్రచార మాధ్యమాల ద్వారా భక్తులకు అవగాహన కల్పించి సహకరించాలని కోరారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి





మొదటిపేజీ తరువాయి - జోన్లుగా విభజన చేసి లక్ష్యాలను నిర్దేశించాం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి భాగాన్ని సర్వీస్ సెక్టార్‌గా, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య భాగం తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి రాష్ట్ర సరిహద్దు ప్రాంతం వరకు వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తున్నాం. ఆయా రంగాలు అభివృద్ధి సాధించడానికి రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకు పటిష్టమైన రోడ్ నెట్‌వర్క్ ఉండాలి. ప్రధానంగా నగరాలు, గ్రామాలతో పాటు పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేస్తూ రోడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ద్వారా కనెక్టివిటీ, మొబిలిటీ పెరుగుతాయి. తద్వారా వ్యాపార, వాణిజ్య రంగాలు వృద్ధి సాధిస్తాయి. మౌలిక సదుపాయాల కల్పనలో రోడ్లు మాత్రమే కాకుండా హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో కూడా తెలంగాణ ఎన్నో కీలకమైన చర్యలు చేపట్టింది. హెల్త్ కేర్ ప్రాధాన్యత దృష్ట్యా పురాతన ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని అత్యంత అధునాతన వసతులతో నిర్మిస్తున్నాం. అలాగే రాష్ట్రంలోని టిమ్స్ ఆస్పత్రులు, వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు మొత్తంగా 8 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రులను నిర్మిస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌కు హైదరాబాద్ వేదిక కావడం గర్వకారణంగా ఉందని చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగస్వాములు కావాలని సదస్సుకు హాజరైన ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆహ్వానం పలికారు. ఈ సదస్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, ఐఆర్‌సీ అధ్యక్షుడు లక్ష్మి కాంత పది గారు, ఇతర కార్యవర్గ సభ్యులు, కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు, ఆయా సంస్థలకు చెందిన నిపుణులు హాజరయ్యారు.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం



మొదటిపేజీ తరువాయి - హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయం నుంచి విద్యాసాగర్‌తో తనకు ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "వరంగల్ కేంద్రంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్ మరణంతో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయింది" అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వరంగల్ వేదికగా సాగిన పోరాటాల్లో, ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు.అచ్చా విద్యాసాగర్ మృతి పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి, పార్టీకి విద్యాసాగర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మరణం పార్టీకి, ఉద్యమకారులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉద్యమ కాలం నుంచి నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నేత విద్యాసాగర్ మృతితో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

సాగు బాగుంటేనే సుభిక్ష తెలంగాణ!

మొదటిపేజీ తరువాయి - సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన ప్రముఖులకు 'ఇందిరా గాంధీ కృషి రత్న' పురస్కారాలను ముఖ్యమంత్రి తన నివాసంలో అందజేశారు. వ్యవసాయ రంగానికి సేవలు అందించిన శాస్త్రవేత్తలు, పాత్రికేయులు, రైతులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఈ అవార్డులకు ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన డాక్టర్ ఎం.సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి.శిఖామణి (వ్యవసాయ శాస్త్రవేత్తలు), ఆర్. దిలీప్ రెడ్డి (పాత్రికేయుడు), లోనావత్ శాంతా బాయి (గిరిజన రైతు),ఎ

కె.లావణ్య (సేంద్రియ రైతు) ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలను ముఖ్యమంత్రి చేతులమీదుగా అందుకున్నారు. ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండ రెడ్డి , కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి , ఎం. భవాని రెడ్డి తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస.. మహమ్మద్ యూనస్ ఇంటికి నిప్పు



మొదటిపేజీ తరువాయి - చోటుచేసుకున్న ఘర్షణల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా, రాజధాని ఢాకాలో వరుసగా బాంబు పేలుళ్లు కలకలం రేపాయి. ఇదే సమయంలో చట్టోగ్రామ్‌లోని మాజీ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పూర్వీకుల ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. అలాగే పలు ప్రాంతాల్లోని గ్రామీణ్ బ్యాంక్ శాఖలపై కూడా దాడులు జరిగాయి. పశ్చిమ నరైల్ జిల్లాలో అవామీ లీగ్ శ్రేణులు జరిపిన దాడిలో అధికార బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)కి చెందిన ఇద్దరు స్థానిక నేతలు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. దేశంలోని దాదాపు 28 జిల్లాల్లో డజన్ల కొద్దీ నాటు బాంబుల పేలుళ్లు, వాహనాల దహనం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ హింసాత్మక పరిణామాల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాజధాని ఢాకాలో గత 24 గంటల్లో మాజీ విద్యాశాఖ మంత్రి నూరుల్ ఇస్లాం నహీద్‌తో సహా మొత్తం 565 మందిని అదుపులోకి తీసుకున్నారు. అల్లర్లకు పాల్పడిన వారిపై ఆడియో, వీడియో ఆధారాలను పరిశీలించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్ స్పష్టం చేశారు. మరోవైపు పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని రెహమాన్.. అవామీ లీగ్‌ను ఒక ఉగ్రవాద సంస్థగా అభివర్ణించారు. దేశంలో ఫాసిస్టు శక్తులు మళ్లీ పుంజుకోకుండా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. 2024 నాటి విద్యార్థుల ఉద్యమంపై అణచివేత కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనాకు ప్రత్యేక ట్రైబ్యునల్ మరణశిక్ష విధించి ఏడాది పూర్తయిన సందర్భంగా అవామీ లీగ్ ఈ బంద్ చేపట్టింది. ప్రస్తుతం భారత్‌లో ఉన్న హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ కోరుతుండగా, తాజా ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.

టాక్స్ తగ్గించాం.. మరి జీతాలు పెంచారా?



మొదటిపేజీ తరువాయి - పిలుపునిచ్చారు. భారత్ కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలను అందిపుచ్చుకోవడానికి సంస్థలే సొంతంగా నిర్దిష్ట వ్యూహాలను రూపొందించుకోవాలని సూచించారు. ప్రతిదానికీ ప్రభుత్వంపైనే ఆధారపడవద్దని హితవు పలికారు. విదేశాలకు ఎగుమతి చేసే ఉత్పత్తులకే అత్యున్నత నాణ్యతను కేటాయిస్తూ 'ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ' పేరిట ప్రచారం చేయడంపై మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విదేశీ వినియోగదారులకు అందించే నాణ్యమైన వస్తువులనే భారతీయ పౌరులు కూడా పొందే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. దేశీయ మార్కెట్‌ను తేలిగ్గా తీసుకోవద్దని హితవు పలికారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయాలని ప్రధాని కోరారు. ప్రపంచానికే ఫార్మసీ హబ్ గా పేరుగాంచిన భారత్.. కీలకమైన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (ఏపీఐ), ముడి పదార్థాల కోసం ఇతర దేశాలపై బిలియన్ల డాలర్లు వెచ్చించాల్సి రావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సమృద్ధిగా ముడి వనరులు ఉన్నప్పటికీ అల్యూమినియం, స్టీల్ రంగాల్లో ప్రత్యేక ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం తగదన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లో భారత ఎగుమతుల వాటా కేవలం 2 నుంచి 2.5 శాతానికే పరిమితం కావడంపై దృష్టి సారించాలని, గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వర్గాలకు సూచించారు.

మొదటి భర్త కుటుంబ ఆస్తిలో రెండో వివాహం పిల్లలకు వాటా

మొదటిపేజీ తరువాయి - ఆమె రెండో వివాహం ద్వారా జన్మించిన పిల్లలు కూడా ఆ ఆస్తిని వారసత్వంగా పొందేందుకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీలోని వ్యవసాయ భూమి వారసత్వానికి సంబంధించిన వివాదంలో మొదటి భర్త కుటుంబీకుల వాదనను తోసిపుచ్చుతూ, మహిళ రెండో పెళ్లి కుమారులకు అనుకూలంగా అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ వివాదం వివరాల్లోకి వెళితే... ఖజానో అనే మహిళకు మొదటి భర్త మౌజీ రామ్, కుమారుడు రామ్ చందర్ మరణానంతరం సుమారు 45 బిగాల వ్యవసాయ భూమి లభించింది. ఆ తర్వాత ఆమె బాల్‌కిషన్‌ను రెండో వివాహం చేసుకోగా... చంద్ రామ్, చందర్ భాన్ జన్మించారు. ఖజానో మరణం తర్వాత మొదటి భర్త కుటుంబీకులు ఆ భూమి తమ పూర్వీకులదని వాదించగా, రెండో పెళ్లి ద్వారా పుట్టిన కుమారులు వారసత్వ హక్కును కోరారు. సుల్తాన్ సింగ్ వర్సెస్ ఫైనాన్షియల్ కమిషనర్ కేసులో న్యాయస్థానం ఈ అంశాన్ని లోతుగా పరిశీలించింది. హిందూ వారసత్వ చట్టం 1956 అమల్లోకి రాకముందే ఖజానో ఆ భూమిని అనుభవిస్తున్నారని, సెక్షన్ 14(1) ప్రకారం ఆమెకున్న పరిమిత హక్కులు కాస్తా సంపూర్ణ యాజమాన్య హక్కులుగా మారాయని కోర్టు పేర్కొంది. దీంతో ఆమె ఆ ఆస్తికి తాత్కాలిక సంరక్షకురాలిగా కాకుండా పూర్తి స్థాయి స్వతంత్ర యజమానిగా గుర్తింపు పొందారని వివరించింది. ఢిల్లీ భూ సంస్కరణల చట్టం 1954 నిబంధనల ప్రకారం ఆమె మరణించే నాటికి ఉన్న వ్యక్తిగత చట్టాల ఆధారంగా చట్టబద్ధ వారసులైన చంద్ రామ్, చందర్ భాన్‌లకే ఆ భూమి దక్కుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒక ఆస్తి ఎక్కడి నుంచి వచ్చిందనే మూలాల కంటే, సదరు మహిళ మరణించే సమయానికి ఆ ఆస్తిపై ఆమెకున్న హక్కు స్వభావమే ప్రధానమని న్యాయస్థానం తేల్చిచెప్పింది.

చెరుకుపల్లి నూతన ఎంపీపీ బొర్రు రూపశ్రీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం.

ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి.





చెరుకుపల్లి **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగిన చెరుకుపల్లి నూతన మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) శ్రీమతి బొర్రు రూపశ్రీ గారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన బొర్రు రూపశ్రీ కి మంత్రి అనగాని సత్యప్రసాద్ పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. అదే స్ఫూర్తితో చెరుకుపల్లి మండలాన్ని మౌలిక సదుపాయాలు, సంక్షేమం మరియు అభివృద్ధి ఇలా అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇందుకోసం స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో, సమష్టిగా కృషి చేయాలి" అని మంత్రి ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని నూతన ఎంపీపీకి, సభ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల పరిషత్ అధికారులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఎంపీపీ బొర్రు రూపశ్రీ కి అభినందనలు తెలిపారు.

పోస్టర్స్,ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ 7వ తేదీన ఆర్.సి.యం చర్చ్ గ్రౌండ్ ,గ్రాండ్ క్రిస్మస్

విశిష్ట అతిథిగా రెవరెండ్ జినుకూటి.జాన్ బాబు

దోర్నాల**నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 7 వ తేదీన ఆర్.సి.యం చర్చ్ గ్రౌండ్ నందు జరుగుచున్న గ్రాండ్ క్రిస్మస్ - 2026 కి విశిష్ట అతిది గా రెవరెండ్ జినుకూటి జాన్ బాబు ఏటిబిసి డైరెక్టర్ హైదరాబాద్ మరియు అమెరికా వరల్డ్ అలియన్స్ బాప్టిస్ట్ మెంబర్ ని దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ లోని కమిటీ పెద్దలు మరియు క్రైస్తవ నాయకులు శాలువ మరియు పూల మాల తో సత్కరించి ఆహ్వానించడం జరిగింది.అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ట్రైబల్ మినిస్ట్రీస్ కో ఆర్డినేటర్ బ్రదర్ సింగా నాగరాజు గారిని గ్రాండ్ క్రిస్మస్ - 2026 కి అసోసియేషన్ పెద్దలు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్, వైస్ ప్రెసిడెంట్ ప్రీచర్ చాట్ల ఇర్మియా, జాయింట్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ బరిగెల జాన్







ప్రసాద్,అసోసియేషన్ ట్రెజరర్ రెవరెండ్ రంజిత్ రాజ్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ బి.యన్ అగస్టిన్ , మార్కాపురం జిల్లా ఏఐసిసిసి జనరల్ సెక్రటరీ రెవరెండ్ యలకపాటి ఇజ్రాయేల్, దోర్నాల మండల ఏఐసీసీ ప్రెసిడెంట్ రెవరెండ్ యలకపాటి ప్రేమన్న, దోర్నాల మండల ఏఐసిసిసి అధ్యక్షుడు రెవరెండ్ పూర్ణకంటి జేమ్స్,సువార్తికులు దర్శనం ఇమ్మానుయేల్ , సువార్తికులు గోన లివింగ్ స్టోన్ , బ్రదర్ కోడి శ్రీను మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

శాంతిఖని గనిమీద టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్



బెల్లంపల్లి నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): బెల్లంపల్లి మంచిర్యాల జిల్లా.టిఎన్టియుసి(రాజుఖ)ఆధ్వర్యంలో గురువారం శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు నందు గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా నాయకులు కార్మికుల సమస్యలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం భారీగా కార్మికులు



టిఎన్టియుసిలోకి చేరడం జరిగింది.చేరిన వారిని కండవాలు కప్పి సహధారణంగా ఆహ్వానం చేయటం జరిగింది.తదుపరి శాంతిఖని కార్మికుల సమక్షంలో నూతనంగా ఫిట్ కమిటీని,సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (రాజుఖ)జనరల్ సెక్రెటరీ మణిరాం సింగ్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఫిట్ కార్యదర్శిగా గడమల్ల శంకర్,సహ కార్యదర్శిగా హరీష్,పి.శ్రావణ్, జనరల్ షిఫ్ట్ సెక్రటరీగా హరిబాబు,పి.నరేష్,ఏరిలే షిఫ్ట్ ఇంచార్జ్ ఉట్నూరు శ్రీనివాస్,వీ.రిలే ఇంచార్జ్ మిట్టపల్లి సదానందం,సి రిలే ఇన్చార్జ్ పి.నాగేష్ లను ఏకగ్రీవంగా కార్మికుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే శాంతిఖని మైన్ ను ప్రైవేటు వాల్లకు ఇవ్వకుండా సింగరేణి యజమాన్యం,అండర్ గ్రౌండ్ లో ఎస్డిఎల్ లను ప్రవేశపెట్టి ఉత్పత్తిని పెంచాలని పెండింగ్ సమస్యల పరిష్కారం కరోనా సమయంలో గైరాజరై డిస్మిస్ అయినా కార్మికులకు ఎలాంటి కండిషన్స్ పెట్టకుండా వారికి తిరిగి ఉద్యోగంలో తీసుకోవాలి పనిముట్ల కొరత బూట్లు యూనిఫాం హెల్మెట్లు గనిలో గాలి కొరత లేకుండా చూడాలని గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు టీ.మణి రామ్ సింగ్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ గద్దెల నారాయణ ఎస్.సి.ఎల్.యు.జతీవనవత్ఖుశ్రీం, ఓ.జీవరత్నం టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బొల్లు మల్లయ్య,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్లూరి పోశం,బెల్లంపల్లి ఏరియా ఆర్గనైజర్ గజ్జె దుర్గయ్య,బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.అన్వర్ తదితరులు పాల్గొన్నారు...

అశ్వాపురం ఆలయాల్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు -- ముగ్గురు నిందితుల అరెస్ట్

రూ.7.54 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

అశ్వాపురం, **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓం శక్తి ఆలయం, సాయిబాబా ఆలయాల్లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం డీఎస్పి / ఇన్‌చార్జ్ మణుగూరు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు.ఈ నెల 12, 13 తేదీల మధ్య అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాల తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని మూడు బంగారు పుస్తెల తాళ్లను (105 గ్రాములు), వెండి కిరీటాలు,చేతులు, పాదాలు,శఠగోపం తదితర వెండి వస్తువులను దొంగిలించారు. మొత్తం 7 కిలోల 900 గ్రాముల వెండి వస్తువులతో పాటు బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.7,54,000 ఉంటుందని ఆలయ సూపర్‌వైజర్ రామకృష్ణన్ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు,డీఎస్పి పర్యవేక్షణలో సిసిఎస్ బృందం,అశ్వాపురం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం గొల్లగూడెం శివారులోని సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు అశ్వాపురంలోని ఓం శక్తి,సాయిబాబా ఆలయాల్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించారు.వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు.అరెస్టయిన నిందితులు షేక్ జానీ ఏ జానీ షరీఫ్ -- నవభారత్,పాల్వంచ (స్వస్థలం: రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ మండలం),సప్పా కాంతారావు -- కమ్మరిగూడెం గ్రామం, వేలేరుపాడు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్,ఊర లింగయ్య -- కొత్తపేట గ్రామం,కేతపల్లి మండలం,నల్గొండ జిల్లా.విచారణలో భాగంగా నిందితుల గత నేర చరిత్రను పరిశీలించగా షేక్ జానీపై 11,సప్పా కాంతారావుపై 14,ఊర లింగయ్యపై 8 చోరీ కేసులు ఉన్నట్లు వెల్లడైంది.అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ అరుణ్ కుమార్ తెలిపారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేసిన అశ్వాపురం పోలీస్ సిబ్బంది,సిసిఎస్ బృందాన్ని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



పెద్దనాపల్లి అభివృద్ధికి బాటలు వేస్తాం-సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి గంగా భవాని సురేష్



వైసీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఇంటింటా ప్రచారం

ముద్రగడ గిరిబాబు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి

ఏలేశ్వరం, **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):**ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామ వైసీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గొల్లపల్లి గంగాభవాని సురేష్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాలు, మాజీ ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ ఆశీస్సులతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం, గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఆమె ప్రచారంలో ప్రజలకు వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్దనాపల్లిని అభివృద్ధి దిశగా నడిపించాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతున్నారు. ప్రచారానికి ముందు ఆంజనేయస్వామి, గ్రామదేవత గుబ్బలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సేవకు అధికారం ఒక గొప్ప అవకాశం మంత్రి అనగాని సత్యప్రసాద్

నిజాంపట్నం నూతన ఎంపీపీగా మోపిదేవి రాజీవ్ ప్రమాణ స్వీకారం.





నిజాంపట్నం, నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన నూతన ఎంపీపీ మోపిదేవి రాజీవ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన మోపిదేవి రాజీవ్‌కు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అధికారం అనేది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశమని గుర్తుచేశారు. మండలంలోని ప్రతి గ్రామానికీ మౌలిక వసతులు కల్పించడంలో మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండాలని నూతన ఎంపీపీకి సూచించారు. కూటమి ప్రభుత్వ సహకారంతో నిజాంపట్నం మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

గండేపల్లిలో కూటమి జయభేరి ఏకగ్రీవంగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక లిఅధ్యక్షురాలిగా నాగరత్నం, ఉపాధ్యక్షుడిగా కందుల చిట్టిబాబు

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని జ్యోతుల నెహ్రూ పిలుపు





కాకినాడ జిల్లా, గండేపల్లి **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** గండేపల్లి మండలం మండల ప్రజా పరిషత్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారి, ఎంపీడీవో సమక్షంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా నాగరత్నం, మండల ఉపాధ్యక్షుడిగా కందుల చిట్టిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యుడు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీలను ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గండేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను కోరారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు పోతుల మోహనరావు అందరికీ స్వీట్ బాక్సులు, బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోర్పు లచ్చయ దొర తదితరులు పాల్గొన్నారు..

రామవరం 13 వ వార్డు మెంబెర్ అభ్యర్థి గా కూటమి తరుపున నామినేషన్ వేసిన : జుత్తుక కుమారి అర్జునుడు





కాకినాడ జిల్లా జగ్గంపేట **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో 13వ వార్డు నెంబర్ గా కూటమి తరపున జుత్తుక కుమారి అర్జునుడు గారు ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది అనంతరం వార్డులో ఓటర్లు అందర్నీ కలిసి వార్డులో ఉన్న అన్ని సమస్యల మీద బాధ్యత తీసుకుని పరిష్కరిస్తానని ఓటర్లు అందరికీ హామీ ఇచ్చుకుంటూ ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్నారు ఓటర్లు అందరితో మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను గెలిపించమని ఓటర్లను అభ్యర్థించారు అదేవిధంగా ఓటర్లు అందరినీ ఓటుహక్కును వినియోగించుకోమని చెప్పారు కూటమి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జుత్తుక జీవన్, జుత్తుక చంటిబాబు, మర్రి రాజు, జుత్తుక సతీష్, జుత్తుక సుగుణ, జుత్తుక సునీత కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పెరుమాళ్లపురంలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

కూటమి సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల ఎంపికపై నేతల పరిశీలన





తుని నియోజకవర్గం -- తొండంగి మండలం **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** పెరుమాళ్లపురం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. జనసేన పార్టీ నాయకులు యనమల కృష్ణుడు, సీనియర్ నాయకులు కొయ్య శ్రీను ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రానున్న స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెరుమాళ్లపురం పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యుల అభ్యర్థుల ఎంపికపై నాయకులు చర్చించి, అభ్యర్థులను పరిశీలించారు. గ్రామంలో కూటమి బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో కూటమి సత్తా - ఏకగ్రీవంగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక

ఎంపీపీగా అల్లు వెంకట దుర్గా ఉదయశ్రీ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీగా చదరం చంటిబాబు

ప్రజాసేవే పరమావధిగా పనిచేయండి – ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపు





కాకినాడ జిల్లా, కిర్లంపూడి **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిశాయి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు ఎంపీటీసీ సభ్యులు మండల నూతన ఎంపీపీగా అల్లు వెంకట దుర్గా ఉదయశ్రీ విజయ్ కుమార్ ను, వైస్ ఎంపీపీగా చదరం చంటిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్ఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ బి. హరికృష్ణ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యుడు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీపీ ఉదయశ్రీని, వైస్ ఎంపీపీ చదరం చంటిబాబును, ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీపీ ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో ఆశీస్సులు తీసుకుని పరిపాలన విభాగం ప్రారంభించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు జెడ్పీటీసీ తోట రవి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ఎంపీటీసీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కిర్లంపూడి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందేలా కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజాసేవకు సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొయ్యూరులో కూటమి ధర్మానికి తూట్లు!

పొత్తు ధర్మాన్ని పాటించని టీడీపీ నాయకులపై రాష్ట్ర అధిష్టానానికి పిర్యాదు చేస్తా

బిజేపీ నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు ,ఎంపిటిసి చక్రరావు ఆరోపణలు.

టీడీపీ, బిజెపి పార్టీల అధిష్టానం దృష్టికి పిర్యాదు చేస్తామని ప్రకటన.

కొయ్యూరులో కూటమి ధర్మానికి తూట్లు!

పొత్తు ధర్మాన్ని పాటించని టీడీపీ నాయకులపై రాష్ట్ర అధిష్టానానికి పిర్యాదు చేస్తా

బిజేపీ నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు ,ఎంపిటిసి చక్రరావు ఆరోపణలు.

టీడీపీ, బిజెపి పార్టీల అధిష్టానం దృష్టికి పిర్యాదు చేస్తామని ప్రకటన.



కొయ్యూరు అల్లూరి జిల్లా **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని టీడీపీ జనసేన బీజేపీ పార్టీల కూటమి ధర్మాన్ని ఏ మాత్రం పాటించలేదని మండల వైస్ ఎంపీపీ ఇస్తామని చెప్పి వైస్ ఎంపీపీ పదవిని టీడీపీ కే ఇచ్చుకుని పొత్తు ధర్మాన్ని పాటించని టీడీపీ నాయకులపై ఆ పార్టీ రాష్ట్ర అధిష్టానానికి, బీజేపీ పార్టీ నేతలకు పిర్యాదు చేయనున్నట్టు పాడేరు బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు ఎంపిటిసి చక్రరావు లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు కొయ్యూరులో గురువారం ఎంపీపీ ప్రమాణ స్వీకారం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజక వర్గ కన్వీనర్ మరియు రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ పాడేరు నియోజక వర్గంలో స్థానిక ఎన్నికలైన జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలలో కొయ్యూరులో తొలుత కూటమి పార్టీల్లో భాగంగా బీజేపీకి ఇస్తామని చెప్పరాని అయితే జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీకే ఎంపిక చేసుకోగా, ఎంపీపీ కైన ఇవ్వాలని కోరగా, కూటమి అభ్యర్థులు గెలిస్తే వైస్ ఎంపీపీ ఇస్తామని మాట ఇచ్చిన టీడీపీ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జిసిసి చైర్మెన్ ఎంవివి ప్రసాద్ గురువారం నిర్వహించిన ఎంపీపీ, ఎంపిటిసిల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీజేపీ ఎంపిటిసి అయిన మేడి బోయిన చక్రరావు కు కాదని టీడీపీ పార్టీలో ఎంపిటిసి అభ్యర్థికే తిరిగి వైస్ ఎంపీపీ పదవి ఇచ్చుకోవడం పట్ల బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు తప్పు పట్టడమే కాక కొయ్యూరు మండలంలోని కూటమి పార్టీఅయిన టీడీపీ పొత్తు ధర్మాన్ని పాటించలేదని ఆరోపణలు చేశారు.మండలంలో బీజేపీ పార్టీ నుండి పోటీ చేసి గెలిచిన ఎంపీటీసీ అభ్యర్థి ఏం. చక్రరావు కు అన్యాయం చేయడం పొత్తు ధర్మాన్ని పక్కన పెట్టిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవికి పిర్యాదు చేయనున్నట్టు పాడేరు నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు ఎంపిటిసి చక్రరావు లు ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

గురువారం ఎంపీపీ ప్రమాణ స్వీకారం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజక వర్గ కన్వీనర్ మరియు రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ పాడేరు నియోజక వర్గంలో స్థానిక ఎన్నికలైన జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలలో కొయ్యూరులో తొలుత కూటమి పార్టీల్లో భాగంగా బీజేపీకి ఇస్తామని చెప్పరాని అయితే జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీకే ఎంపిక చేసుకోగా, ఎంపీపీ కైన ఇవ్వాలని కోరగా, కూటమి అభ్యర్థులు గెలిస్తే వైస్ ఎంపీపీ ఇస్తామని మాట ఇచ్చిన టీడీపీ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జిసిసి చైర్మెన్ ఎంవివి ప్రసాద్ గురువారం నిర్వహించిన ఎంపీపీ, ఎంపిటిసిల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీజేపీ ఎంపిటిసి అయిన మేడి బోయిన చక్రరావు కు కాదని టీడీపీ పార్టీలో ఎంపిటిసి అభ్యర్థికే తిరిగి వైస్ ఎంపీపీ పదవి ఇచ్చుకోవడం పట్ల బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు తప్పు పట్టడమే కాక కొయ్యూరు మండలంలోని కూటమి పార్టీఅయిన టీడీపీ పొత్తు ధర్మాన్ని పాటించలేదని ఆరోపణలు చేశారు.మండలంలో బీజేపీ పార్టీ నుండి పోటీ చేసి గెలిచిన ఎంపీటీసీ అభ్యర్థి ఏం. చక్రరావు కు అన్యాయం చేయడం పొత్తు ధర్మాన్ని పక్కన పెట్టిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవికి పిర్యాదు చేయనున్నట్టు పాడేరు నియోజక వర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు ఎంపిటిసి చక్రరావు లు ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి కట్టుబడిన వారినే సర్పంచులుగా ఎన్నుకోండి-అనూష యాదవ్

డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయాలి

ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగంగా శంఖవరం మండలంలో డా.అనూష యాదవ్ పర్యటన





శంఖవరం, **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** గ్రామపంచాయతీల్లో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు తావులేకుండా గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేసే అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకోవాలని తెలుగు మహిళా జాగృతి వ్యవస్థాపకురాలు డా. అనూష యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగంగా బుధవారం శంఖవరం మండల కేంద్రంతో పాటు గౌరంపేట, సీతంపేట, గొంది కొత్తపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీకి సిద్ధమైన అభ్యర్థులను కలిసి తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శంఖవరం సర్పంచ్ అభ్యర్థి మేకల వీర సూర్యకళ, గౌరంపేట సర్పంచ్ అభ్యర్థి ఒమ్మి వనలక్ష్మిలను సాదరంగా సత్కరించారు. గొంది కొత్తపల్లి గ్రామానికి చెందిన మొల్లి కొండలరావు, సీతంపేట గ్రామానికి చెందిన కుక్క శ్రీనులకు పట్టు కండువాలు కప్పి ఎన్నికల బరిలోకి ఆహ్వానించారు. అదేవిధంగా శృంగవరం గ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేస్తున్న లొండ మంగ, జి. కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి మఠం సత్యనారాయణలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనూష యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలు డబ్బు, మద్యం, ఇతర తాయిలాల ప్రభావంతో కాకుండా ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా జరగాలన్నారు. కులమత, వర్గాలకు అతీతంగా అవినీతికి తావులేని పారదర్శక పాలన అందిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. సర్పంచ్ పదవి రాజకీయ ఆధిపత్యానికి వేదిక కాకుండా గ్రామ ప్రజలకు సేవ చేసే బాధ్యతకు ప్రతీకగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం శంఖవరం మండలానికే పరిమితం కాకుండా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శృంగవరం, రౌతులపూడి, రాజవరం, పారుపాక, చిన్ శంకర్లపూడి, పెద్దిపాలెం, ప్రత్తిపాడు, ఏలూరు, రాచపల్లి తదితర గ్రామాలకు విస్తరిస్తోందని తెలిపారు. తుని, పిఠాపురం నియోజకవర్గాల్లోనూ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి గ్రామ స్వరాజ్యం కోసం పనిచేసే అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తామని డా. అనూష యాదవ్ వెల్లడించారు.

పుల్లలచెరువు ఎంపీపీగా కాకర్ల వరలక్ష్మి, ఏకగ్రీవ ఎన్నిక

వైస్ ఎంపీపీగా కాకర్ల కోటయ్యకు బాధ్యతలు

15 మంది ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం..

అనంతరం ఎన్నిక





పుల్లల చెరువు **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** పుల్లలచెరువు మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) కాకర్ల వరలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా (వైస్ ఎంపీపీ) కాకర్ల కోటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో ఈ ఎంపిక జరిగింది.

15 మంది ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం

ముందుగా మండల అధికారి ఆర్ ఓ వెంకటరమణ నూతనంగా ఎన్నికైన 15 మంది ఎంపీటీసీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో సభ్యులంతా ఏకగ్రీవంగా కాకర్ల వరలక్ష్మి, కాకర్ల కోటయ్యలకు ఆమోదం తెలపడంతో వారు ఎన్నికైనట్లు ప్రకటించారు.ఎంపీపీగా ఎన్నికైన కాకర్ల వరలక్ష్మిని, వైస్ ఎంపీపీ కాకర్ల కోటయ్యను మండల కన్వీనర్ పోట్ల గోవింద్, మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగ నారాయణరెడ్డితో పాటు పలువురు మండల నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. అదే స్ఫూర్తితో పుల్లల చెరువు మండలాన్ని మౌలిక సదుపాయాలు, సంక్షేమం మరియు అభివృద్ధి ఇలా అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇందుకోసం స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో, సమష్టిగా కృషి చేయాలి" అని వారు ఆకాంక్షించారు. సందర్భంగా నూతన ఎంపీపీ కాకర్ల వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కాకర్ల కోటయ్య మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని పేర్కొన్నారు. నూతన నాయకత్వంలో పుల్లలచెరువు మండలం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాస్, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో కెనరా బ్యాంక్ వ్యవస్థాపకులు శ్రీ అమ్మెంబాల్ సుబ్బారావు పాయ్ 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు



కాకినాడ జిల్లా జగ్గంపేట, **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** కెనరా బ్యాంక్ వ్యవస్థాపకులు, మహనీయులు శ్రీ అమ్మెంబాల్ సుబ్బారావు పాయ్ గారి 174వ జయంతి వేడుకలను జగ్గంపేట కెనరా బ్యాంక్ శాఖలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై వ్యవస్థాపకుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, 1906లో ఒక చిన్న సంస్థగా ప్రారంభమైన కెనరా బ్యాంక్ నేడు దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటిగా ఎదగడం వెనుక వ్యవస్థాపకుల దార్శనికతే కారణమన్నారు. పేదవాడికి కూడా బ్యాంకింగ్ సేవలు అందాలనే ఆయన ఆశయం నేటికీ కెనరా బ్యాంక్‌కు మార్గదర్శకమని కొనియాడారు. డిజిటల్ బ్యాంకింగ్‌లో నూతన ప్రస్థానంతో, రూ.30 లక్షల కోట్లకు పైగా వ్యాపార మైలురాయిని చేరుకుని, వ్యవస్థాపకుల ఆదర్శాల స్ఫూర్తితో నిరంతరం పురోగమిస్తున్న కెనరా బ్యాంక్ ప్రజలకు అందిస్తున్న నమ్మకమైన, వేగవంతమైన, ఆధునిక సేవలు అభినందనీయమన్నారు. రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, యువతకు రుణ సదుపాయాలు కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ కెనరా బ్యాంక్ చేస్తున్న సేవలు మరువలేనివని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కుమార్, ఆఫీసర్ శ్రీనివాసు, క్లర్క్ ప్రభాకర్, క్లర్క్ అర్చన, ఖాతాదారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

పిల్లుట్ల కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో జ్వరాలు

వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



మాచవరం **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో గత రెండు రోజులుగా విద్యార్థులకు తీవ్ర జ్వరాలతో ఇబ్బంది పెడుతున్నారు మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆ పాఠశాలలో చదువుతున్న ఏడో తరగతి విద్యార్థి హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేయించుకునేందుకు రావడంతో ఈ విషయం బయటపడింది. దీనిపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత మేడంను వివరణ అడగ్గా జ్వరాలు వస్తున్నాయి వైద్య సిబ్బందికి తెలియజేశామన్నారు. ఇటీవల బాల దినోత్సవం రోజు చన్నీటితో తల స్థానాలు చేయటం వల్ల విద్యార్థులకు జలుబు దగ్గు తో పాటు జ్వరం కూడా వచ్చాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ అన్వేష్ అన్నారు గురువారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ఎటువంటి ఇబ్బంది ఉన్న మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉంటుందని హాస్పిటల్ కైనా రావచ్చు అని లేదా తెలియజేసిన తమ సిబ్బందిని పాఠశాలకు పంపిస్తామని మరో డాక్టర్ బురహాన్ అన్నారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు జ్వరాలు వస్తున్నాయని తెలియజేయడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు వచ్చి తమ చిన్నారులను ఇంట్లకు తీసుకువెళ్లి వైద్య చికిత్స అనంతరం పంపిస్తామని నేరుగా విలేకరులకు తెలిపారు విద్యార్థులకు జ్వరాలు రావడం పట్ల వెంటనే స్పందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి విద్యార్థులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు

కొత్తగా ఎన్నికైన త్రిపురాంతకం మండల ఎంపీపీ గా కె.మాధవి,వైస్ ఎంపీపీ గా వై.లక్ష్మీదేవి

ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం

అట్టహాసంగా సాగిన వేడుక.. తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న నూతన పాలకవర్గం





త్రిపురాంతకం **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** స్థానిక సంస్థల పాలనలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండల పరిషత్ నూతన అధ్యక్షురాలిగా కొండమూది మాధవి,ఉప అధ్యక్షురాలు గా వై లక్ష్మీ దేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి శివన్నారాయణ సమక్షంలో ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం కోలాహలంగా సాగింది. ఆమెతో పాటు నూతనంగా ఎన్నికైన మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీలు) కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఎన్నికల అధికారి నూతన ఎంపీపీ కొండమూది మాధవి తో దైవసాక్షిగా ప్రమాణం చేయించారు.అనంతరం ఆయా స్థానాల నుంచి గెలుపొందిన ఎంపీటీసీ సభ్యులందరితో వరుసగా ప్రమాణ స్వీకారం చేయించి, నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ఎంపీడీవో కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజానీకం నూతన ఎంపీపీ మాధవిను,ఎంపీటీసీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

నాతవరం మండలం ఎంపీపీ. వైస్ ఎంపీపీ నియామకం ఘనంగా

ఎంపీపీగా కొండ్రు మౌనిక.....

వైస్ ఎంపీపీ గా. నందిపల్లి వెంకటరమణ.....





నాతవరం **నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి):** నాతవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఇటీవల జరిగిన మండల ప్రజాపరిషత్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన ఎంపీటీసీల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది ముందుగా నాతవరం మండలం రిటర్నింగ్ అధికారి జి.. మంగ వేణి గెలుపొందిన 18 మంది ఎంపీటీసీలచే ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం ఎంపీపీ గా కొండ్రు మౌనికను ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది అనంతరం నాతవరం మండలం వైస్ ఎంపీపీగా నందిపల్లి వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం వారికి నాతవరం మండలంలో గల సీనియర్ నాయకులు కార్యకర్తలు సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కనక సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియా నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మాణిక్యం పీకే గూడెం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అంకంరెడ్డి సన్యాసియ గన్నవరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

తుఫాన్ నష్టాలపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయి పరిశీలన

రైతులకు పరిహారం చెల్లించాలి.. దెబ్బతిన్న చెరువులు, రహదారులను బాగుచేయాలి

15 రోజులైనా స్పందించని ప్రభుత్వం.. ఎమ్మెల్యే తీరుపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

మొద్దులగూడెం, అచ్యుతాపురం, ఊట్లపల్లిలో పర్యటించిన డా. భూక్యా ప్రసాద్, డా. ఉదయ జ్యోతి

చెరువులకు గండ్లు.. నీట మునిగిన పంట పొలాలు..

రైతుల ఆవేదన

దెబ్బతిన్న రహదారులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్





అశ్వారావుపేట, నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): మురుసు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలు, చెరువులు, రహదారులను అశ్వారావుపేట నియోజకవర్గ, మండల బీఆర్ఎస్ నాయకులు డా. భూక్యా ప్రసాద్, కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిహారం అందించాలని, దెబ్బతిన్న చెరువులు, రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మొద్దులగూడెం అడ్డరోడ్డు వద్ద దెబ్బతిన్న రహదారిని పరిశీలించి, 15 రోజులు గడిచినా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనదారుల భద్రత కోసం తాత్కాలికంగా కర్రలకు బీఆర్ఎస్ జెండాలు కట్టి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేశారు. అనంతరం అచ్యుతాపురంలో చెరువుకు పడిన గండిని, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఊట్లపల్లి అంకమ్మ చెరువు (పెద్ద చెరువు) వద్ద భారీ గండిని పరిశీలించారు. ఎకరాల కొద్దీ పంటలు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా, మంత్రి పరిశీలించి వెళ్లినా తమకు ఎలాంటి సహాయం అందలేదని ఓ రైతు కన్నీటి పర్యంతమయ్యారు. అశ్వారావుపేట--ఊట్లపల్లి ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు శ్రీరామమూర్తి, శెట్టిపల్లి రఘురామ్, గుడవర్తి వెంకటేశ్వరరావు, ధీరసినపు సంజయ్, మాటూరి మోహన్, సోమిని శివశంకర్ ప్రసాద్, తోట వెంకటస్వామి, గెద్దం మంగరాజు, కొండయ్య, బొల్లికొండ చిన్నారావు, అచ్యుతాపురం వార్డు సభ్యుడు కోటమర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రామాంజనేయ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్





భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాంజనేయ కాలనీలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 100 ఇళ్లను తనిఖీ చేయగా, 54 ద్విచక్ర వాహనాలు, 08 ఆటోలను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 45 వాహనాలపై జరిమానాలు విధించగా, 15 వాహనాలకు సంబంధించి జరిమానాలు వసూలు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 11 వాహనాలను పోలీస్ స్టేషన్‌లో అదుపులో ఉంచారు. అదేవిధంగా అక్రమ మద్యం కు సంబంధించి 04 కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ కాలనీ వాసులతో సమావేశమై మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం గురించి వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే మంత్రాలు, చేతబడి వంటి మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని అవగాహన కల్పించారు.రహదారి భద్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కాలనీలోని ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు లక్ష్మి, వెంకటేశ్వర్లు, యాసీన్, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

30, 31 వార్డులలో పెన్షన్ పత్రాలు అందజేత

ఎండీ .లయిక్ అహ్మద్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్

భువనగిరి పట్టణంలో 835 చేయూత పెన్షన్లు మంజూరు

వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు అండగా ఉందాం





యాదాద్రి భువనగిరి నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పహాడి నగర్ ఉర్దూ మీడియం స్కూల్లో 30, 31 వార్డులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను గురువారం అవార్డుల కౌన్సిలర్లు ఎండి. లయక్ అహ్మద్, సుమయ్య తబుసం షఫీక్ అహ్మద్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, బుధవారం ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చేయూత పెన్షన్లు ప్రారంభించుకోవడం జరిగిందని, మిగతా మంజూరు పత్రాలను గురువారం వార్డులలో లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరంతరం ప్రజల కోసం, వారి అభివృద్ధి కొరకు పాటుపడుతున్నా రన్నారు.భువనగిరి నియోజకవర్గానికి 5 వేలకు పైగాచేయూత పెన్షన్లు మంజూరు కాగా, అందులో పట్టణానికి 835 చేయూత పెన్షన్లు మంజూరు చేయించిన శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పేదవాడు సొంత ఇంట్లో ఉండాలని ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అందిస్తున్నారని, వారి నాయకత్వాన్ని రాబోయే రోజుల్లో బలపరచాలని, 2029 లో జరగబోయే ఎన్నికల్లో మరొకసారి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజల బాగు కోసం నిరంతరం తపిస్తున్న అనిల్ కుమార్ రెడ్డికి మనమందరం అండగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి. మజహర్ పాల్గొని మాట్లాడుతూ, నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పగలు, రాత్రి శ్రమిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, రాబోయే రోజుల్లో మనమందరం కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గోలి నరేందర్, మాజీ కౌన్సిలర్ ఎం.డి. షఫీక్ అహ్మద్, మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ ఎం.డి. షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. మన్సూర్, బానోతు సంతోష్ నాయక్, బానోతు జ్యోతి, అహ్మద్ బబ్బు, బానోతు భర్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆశయాలే ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తి

పేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది: ఆది శ్రీనివాస్



వేములవాడ టౌన్ నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీది చెరగని ముద్ర అని, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. 1984లో ఉగ్రవాదుల కాల్పుల్లో ఆమె ప్రాణాలు కోల్పోయి 42 సంవత్సరాలు అవుతున్నా, ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజాహిత నిర్ణయాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరా గాంధీ.. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, పేదలకు భూముల పంపిణీ, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఇందిరమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని వివరించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలోని కోటి ఐదు లక్షలకు పైగా కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని; మహిళల ఆత్మగౌరవం, సాధికారతకు ప్రతీకగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా, మహిళలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరా గాంధీ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని సామాజిక రుగ్మతలు, దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరీబోళ్ల ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి చిరునామా ఇందిరమ్మ రాజ్యమని పేర్కొంటూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

నాగారం శ్రీనివాస్ నగర్‌లో హైడ్రా కొరడా!

1,127 గజాల పార్కు స్థలం ఆక్రమణపై చర్యలు.. ప్రహరీ గోడ కూల్చివేత

స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు

కీసర నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కాలనీలో పార్కు స్థలం ఆక్రమణకు గురైందంటూ స్థానికులు చేసిన ఫిర్యాదుపై స్పందించిన అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణకు సంబంధించిన ప్రహరీ గోడను కూల్చివేశారు. స్థానికుల వివరాల ప్రకారం.. శ్రీనివాస్ నగర్ కాలనీలో 2016 సంవత్సరంలో సుమారు 1,127 గజాల విస్తీర్ణంలో కేటాయించిన పార్కు స్థలం ఆక్రమణకు గురైందని ఆరోపిస్తూ కాలనీవాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడి ప్రజల అవసరాలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా అధికారులు సంబంధిత స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పార్కు స్థలానికి సంబంధించిన ప్రహరీ గోడను తొలగించారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన పార్కు స్థలాలు వ్యక్తిగత ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో పార్కులు, రహదారులు, ఇతర ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు తావులేకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక భవనాలు దోహదం

జగన్నాధపురంలో మహిళా సంఘ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





అశ్వారావుపేట నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక భవనాలు ఎంతగానో దోహదపడతాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో నిర్మించిన గిరిజన గ్రామ మహిళా సంఘ భవనంతో పాటు నారాయణపురం లోని గీతాంజలి, నవరత్న మహిళా సంఘ భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. నారాయణపురం సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి భవనాలను ప్రారంభించారు. అనంతరం భవనంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి సరైన వసతి లేక ఇళ్ల వద్ద సమావేశమయ్యేవారని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక భవనాలు అందుబాటులోకి రావడంతో మహిళలందరూ ఒకే చోట సమావేశమై పొదుపు, ఆర్థిక లావాదేవీలు, సంఘాల అభివృద్ధి, మహిళల ఆర్థిక సమస్యలపై చర్చించుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రత్యేక భవనాలు అందుబాటులోకి రావడం పట్ల మహిళా సంఘాల సభ్యులు, కమిటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు జూపల్లి రమేష్, ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, నాలుగో వార్డు సభ్యుడు మడకం ఆంధ్రయ్య, గ్రామ అధ్యక్షుడు చిన్నంశెట్టి నాగేంద్ర కుమార్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పెదపూడి సత్యవతి, సందీప్ కుమార్, చందా రామారావు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం ప్రారంభం: తొర్రూరు ఎంపీడీవో



తొర్రూర్, నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): తొర్రూరు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నేటి నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పథకం 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల కుటుంబ పెద్దకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. కుటుంబ యజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

చాంబర్ ఎన్నికల్లో ఏకపక్ష నిర్ణయాలు!

పోటీ నుంచి తప్పించేందుకే కుట్ర.. బచ్చు శ్రీనివాస్ ప్యానల్ ఆరోపణ..



భద్రాచలం, నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో తమను పోటీ నుంచి తప్పించేందుకు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అధ్యక్ష అభ్యర్థి బచ్చు శ్రీనివాస్, ప్యానల్ సభ్యులు కల్కి వాసు శ్రీనివాస్, భరత్ ఆరోపించారు. నామినేషన్లు ఆమోదించిన అనంతరం కొత్త నిబంధనలు విధించి, వాటికి అంగీకరించలేదనే కారణంతో అనర్హులుగా ప్రకటించడం అన్యాయమని గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఎన్నికల గుర్తు కేటాయింపు పేరుతో పిలిచి, ఎన్నికల్లో అవకతవకలు జరిగినా న్యాయస్థానాన్ని ఆశ్రయించబోమంటూ అంగీకార పత్రంపై సంతకాలు చేయాలని ఒత్తిడి తెచ్చారని తెలిపారు. అభ్యంతరకరమైన రెండు షరతులను తొలగించాలని కోరినా అంగీకరించలేదని, తాము ఎంచుకున్న బంతి గుర్తును కేటాయించకుండా అనర్హులుగా ప్రకటించారని ఆరోపించారు. సమయానికి హాజరై హాజరు పుస్తకంలో సంతకాలు చేసినప్పటికీ, ఆలస్యంగా వచ్చినట్లు పేర్కొనడం అవాస్తవమన్నారు. సభ్యత్వ నమోదు కోసం 1,091 మంది నుంచి వసూలు చేసిన రూ.5.45 లక్షలను చాంబర్ ఖాతాలో జమ చేయాలని కోరినా స్పందించలేదన్నారు. సభ్యత్వ కమిటీ తన పరిధి దాటి సమావేశం నిర్వహించి, సభ్యుల అభిప్రాయాలు తీసుకోకుండానే ఎన్నికల అధికారిని నియమించిందని విమర్శించారు. సభ్యత్వాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిధులను చాంబర్ ఖాతాలో జమ చేయడంతోపాటు తటస్థ అధికారితో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. ఎన్నికలను అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదని, వ్యాపారుల హక్కులు, ఎన్నికల పారదర్శకత కోసం పోరాడతామని, తమ అనర్హత నిర్ణయంపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

కీసర డివిజన్ లో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కీసర డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కర్రె బలమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తటాకం లక్ష్మణ్ శర్మ, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సత్తి రెడ్డి, అధికార ప్రతినిధి జూపల్లి రవీందర్, కోశాధికారి రాజు గుప్తా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారి నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ లో రూ.19 లక్షల గంజాయి పట్టివేత

38 కేజీల గంజాయి స్వాధీనం, ఇద్దరి అరెస్ట్



సిటీ క్రైమ్ నవంబర్ 19 (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): ఒరిస్సా ప్రాంతం నుంచి రైల్లో గంజాయిని తీసుక వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి టీం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మంజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుల వద్ద 38 కేజీల గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయిని తీసుకు వెళ్లాల్సినటువంటి వ్యక్తుల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఎస్టిఎఫ్ టీం అరెస్ట్ చేశారు. ఈ కేసులో గంజాయి ఒరిస్సా నుంచి తీసుకొచ్చిన నీలేష్ (21) ఇయర్స్ టు ఫెన్ (19) ఇయర్స్ లను అరెస్ట్ చేసి గంజాయి తోపాటు నిందితులిద్దరిని మల్కాజ్గిరి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

కూరల్లో వేసే ఈ ఆకు ఆరోగ్యానికి దివ్యౌషధం తినేటప్పుడు తీసిపారేయకండి



సాధారణంగా కూరల్లో సువాసన కోసం కరివేపాకు వేస్తారు. కానీ ఈ కరివేపాకును తినేవాళ్లు తక్కువగా ఉంటారు. చాలామంది కూరలో కరివేపాకు కనిపించగానే తినకుండా పక్కకు పెడుతారు. ఎక్కువ మంది ఇలా కరివేపాకును తీసిపారేస్తారు కాబట్టే.. ఎవరినైనా లెక్కచేయకపోతే 'నన్ను కూరలో కరివేపాకులా తీసిపారేస్తున్నారు' అంటూ వాపోతారు. కానీ కరివేపాకును పారవేయద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే దానిలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. పలు సమస్యలకు అది దివ్యౌషధంగా పనిచేస్తుంది. మరి కరివేపాకుతో కలిగే ఆ ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఒకసారి పరిశీలిద్దాం ప్రయోజనాలు కరివేపాకుకు జీర్ణశక్తిని పెంచే లక్షణం ఉన్నది. అందుకే ఆహారంలో తరచూ కరివేపాకు వాడటంవల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకు శరీరానికి అవసరమైన విటమిన్ ఎ, సి లను సరఫరా చేస్తుంది. రక్తంలో కొలెస్టరాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల కరివేపాకును తరచూ తీసుకుకోవడం ద్వారా బరువు పెరిగే ప్రమాదం నుంచి కూడా బయటపడవచ్చు. కరివేపాకులో ఉన్న ఔషధ గుణాలు రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంతో కూడా తోడ్పడుతాయి. కరివేపాకుల్లో ఉండే ఫైబర్ ఇన్సులిన్‌ను ప్రభావితం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. అంతేకాదు కరివేపాకు మలబద్ధకం సమస్యను కూడా తొలగిస్తుంది. కరివేపాకులో మెదడుతోపాటు నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తోడ్పడే పదార్థాలు చాలా ఉంటాయి. కరివేపాకుతోపాటు దాని నూనె కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బయాటిక్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంలో తోడ్పడుతుంది. కరివేపాకు చర్మానికి కూడా మేలు చేస్తుంది. కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి ఆ నీటితో స్నానం చేస్తే ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుంచి పరిష్కారం లభిస్తుంది.

కోడిగుడ్డు పచ్చసొన తింటే ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందా



కోడిగుడ్డు పచ్చసొన (జుస్ట్రస్ట్ శీశ్రీ ఎ) తినాలంటే చాలామంది భయపడుతుంటారు. ఎందుకంటే దాంట్లో కొవ్వుల శాతం ఎక్కువగా ఉంటుందని, అది తినడంవల్ల రక్తనాళాల్లో చెడు కొవ్వు పెరుగుతుందని ఆందోళన చెందుతారు. కొవ్వు పెరిగితే రక్తనాళాలు మూసుకుపోయి గుండె జబ్బులు వస్తాయని జంకుతుంటారు. ఒంట్లో కొవ్వు పెరిగి స్థూలకాయం వంటి ఇతర అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉందని మరికొంత మంది కోడిగుడ్డు పచ్చసొనను పక్కన పెడుతుంటారు. కానీ అది ఒట్టి అపోహ మాత్రమేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి కోడిగుడ్డు పచ్చసొనతో ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. కోడిగుడ్డు పచ్చసొన అధిక మొత్తంలో కొవ్వులు కలిగి ఉన్నప్పటికీ దాని ద్వారా రక్తంలో కొలెస్టరాల్ స్థాయిలు మాత్రం పెరుగవని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. గుడ్డు పచ్చసొనను తినకపోవడం వల్ల ముఖ్య పోషకాలైన కొలైన్, సెలీనియం, జింక్‌తోపాటు విటమిన్ ఎ, బి, ఇ, డి, కె కూడా కోల్పోతారు. బి కాంప్లెక్స్, విటమిన్ డి లకు ప్రధాన వనరుగా గుడ్డును పేర్కొంటారు. కోడిగుడ్డు పచ్చసొనలో ఐరన్ శాతం అధికంగా ఉంటుంది. దాన్ని మన శరీరం సులువుగా గ్రహిస్తుంది. అదేవిధంగా గుడ్డులో ఉండే ల్యూటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. అంతేగాక పలు జీవక్రియలు సక్రమంగా జరిగేందుకు గుడ్డులోని పోషకాలు సహకరిస్తాయి. పచ్చసొనలో కేలరీలు కూడా తక్కువే ఉంటాయి. కాబట్టి తిన్నా బరువు పెరుగుతారన్న బెంగలేదు. నిశ్చింతగా గుడ్డు మొత్తం తినొచ్చు.

ఆహారాలను ఫ్రిజ్‌లో ఉంచి పదే పదే వేడి చేసి తింటున్నారా ఎలాంటి వ్యాధులు వస్తాయంటే



పండుగలు, కుటుంబ వేడుకల తర్వాత బిర్యానీ, పులావ్, పనీర్ వంటకాలు, కూరలు, స్వీట్లు, వేయించిన పదార్థాలు మిగిలిపోవడం సాధారణం. వీటిని ఫ్రిజ్‌లో పెట్టి మరుసటి రోజు మళ్లీ వేడి చేసి తింటుంటారు. అయితే ఆహారాన్ని ఎంత వేడిచేశామన్నదాని కంటే, వండిన తర్వాత ఎంతసేపటికి నిల్వ చేశామన్నదే దాని భద్రతను నిర్ణయిస్తుంది. వండిన ఆహారం చేతులు, గరిటెలు, పాత్రలు, వంటగది ఉపరితలాల ద్వారా బ్యాక్టీరియా బారిన పడే అవకాశాలు ఉంటాయి. కొన్ని బ్యాక్టీరియా వండినప్పటికీ బీజరూపంలో మిగిలి, అనుకూలమైన ఉష్ణోగ్రతల్లో పెరిగి విషపదార్థాలను విడుదల చేస్తాయి. మళ్లీ వేడి చేయడం వల్ల క్రియాశీలంగా పెరుగుతున్న చాలా బ్యాక్టీరియా నశించినా, కొన్ని విషపదార్థాలు అధిక వేడిని తట్టుకుని మిగిలిపోతాయి. అందువల్ల వేడి చేశామనే కారణంతో ఆహారం సురక్షితమని భావించకూడదు. ఎక్కువ సేపు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితే వండిన ఆహారాన్ని ఎక్కువసేపు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మరో పెద్ద తప్పు. ముఖ్యంగా 5 నుంచి 60 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతల్లో అనేక బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతాయి. పాడయ్యే అవకాశం ఉన్న ఆహారాన్ని వండిన లేదా వడ్డించిన రెండు గంటల్లోపు ఫ్రిజ్‌లో పెట్టాలి. పరిసర ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ దాటితే ఈ సమయాన్ని గంటకు తగ్గించాలి. పెద్ద పాత్రల్లో ఉన్న వేడి బిర్యానీ, కూరలు మధ్యభాగంలో ఎక్కువసేపు వేడిగానే ఉండి బ్యాక్టీరియా పెరుగుదలకు అనుకూలంగా మారుతాయి. అందుకే వాటిని చిన్న, వెడల్పైన పాత్రల్లోకి మార్చి త్వరగా చల్లార్చాలి. ముఖ్యంగా అన్నం విషయంలో మరింత జాగ్రత్త అవసరం. పచ్చి బియ్యంలో ఉండే బాసిల్లస్ సెరియస్ అనే బ్యాక్టీరియా బీజాలు వండిన తర్వాత కూడా మిగిలే అవకాశం ఉంటుంది. అన్నాన్ని గది ఉష్ణోగ్రత వద్ద ఎక్కువసేపు ఉంచితే అవి పెరిగి సెర్యూలైడ్ అనే వేడిని తట్టుకునే విషపదార్థాన్ని విడుదల చేస్తాయి. దీనివల్ల వికారం, వాంతులు, కడుపునొప్పి వస్తాయి. అన్నాన్ని త్వరగా చల్లార్చి, గంటలోపు ఫ్రిజ్‌లో పెట్టి, సాధ్యమైనంతవరకు ఒక రోజులో తినడం మంచిది. పదే పదే ఆహారాన్ని వేడి చేస్తే.. ఆహారాన్ని పదేపదే ఫ్రిజ్ నుంచి బయటకు తీసి వేడి చేసి, మిగిలినదాన్ని తిరిగి నిల్వ చేయడం వల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఎక్కువవుతాయి. మైక్రోవేవ్‌లో వేడి చేసేటప్పుడు ఆహారం అంతటా సమానంగా వేడి కాదు. అందువల్ల మధ్యమధ్యలో కలుపుతూ పూర్తిగా వేడి చేయాలి. ఆహారం లోపలి ఉష్ణోగ్రత సుమారు 74 డిగ్రీల సెల్సియస్‌కు చేరాలి. పులుసులు, సూపులు, సాస్‌లను బాగా మరిగించాలి. పాలు, పనీర్, మాంసం, గుడ్లు, క్రీమ్‌తో చేసిన వంటకాలు, స్వీట్లు కూడా సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి.

చలికాలంలో ముక్కు దిబ్బడ సమస్య ఎందుకు ఎక్కువవుతుంది తగ్గేందుకు ఏం చేయాలి



చలికాలంలో ముక్కు మూసుకుపోవడం, ముఖం చుట్టూ ఒత్తిడిగా లేదా నొప్పిగా అనిపించడం, ముక్కులో దిబ్బడ వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. వీటిని సాధారణ జలుబుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇవి జలుబు వల్లే రావు. వైరల్ ఇన్ఫెక్షన్లతోపాటు దుమ్ము, బూజు, పెంపుడు జంతువుల నుంచి వచ్చే వెంట్రుకలు, ఇతర అలర్జీ కారకాలు కూడా ఈ సమస్యలకు కారణమవుతాయి. గాలి నాణ్యత తగ్గడం, పొగమంచు, కాలుష్య కారకాలు ముక్కులోని మార్గాలను చికాకు పెట్టి పొడిబారడం, వాపు, దిబ్బడకు దారితీస్తాయి. సమస్యకు అసలు కారణం ఏమిటో తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే సాధారణ జలుబు కొద్ది రోజుల్లో దానంతట అదే తగ్గిపోతుంది. కానీ అలర్జీ వల్ల వచ్చే లక్షణాలు అదే అలర్జీ కారకాలకు మళ్లీ గురైనప్పుడు తిరిగి కనిపిస్తాయి. దుమ్ము, కాలుష్యం, పొడి గాలి కూడా ముక్కు, సైనస్ భాగాలను నిరంతరం ఇబ్బంది పెడతాయి. లక్షణాలు ఎప్పుడు మొదలవుతున్నాయి, వాటిని ఏ అంశాలు ప్రేరేపిస్తున్నాయి అనే విషయాలను గమనిస్తే సమస్యను నియంత్రించుకోవడం సులభమవుతుంది.

కారణాలు ఏమిటి

చలికాలంలో సైనస్ సమస్యలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. ఈ సమయంలో చాలామంది ఎక్కువసేపు ఇంట్లోనే గడుపుతారు. ఇళ్లలో పేరుకుపోయే దుమ్ము, బూజు, ఇతర అలర్జీ కారకాలకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. చల్లని, పొడి గాలి ముక్కులోని లోపలి పొరలను పొడిబారేలా చేసి చికాకు కలిగిస్తుంది. దీనికి కాలుష్యం కూడా తోడవుతుంది. గాలి నాణ్యత తక్కువగా ఉన్నప్పుడు పొగమంచు, ఇతర కాలుష్య పదార్థాలు ముక్కు, సైనస్ లోపలి పొరలను ప్రభావితం చేసి వాపు, దిబ్బడ, అసౌకర్యాన్ని పెంచుతాయి. వాయు కాలుష్యానికి అలర్జీ సంబంధిత పై శ్వాసనాళ సమస్యలు, అలర్జిక్ రైనైటిస్, దీర్ఘకాలిక సైనసైటిస్ వంటి పరిస్థితులకు సంబంధం ఉందని 64 అధ్యయనాలు, దాదాపు 1.2 కోట్ల మంది వివరాలను పరిశీలించిన పరిశోధనలు సూచించాయి. అందువల్ల తరచూ ముక్కు, సైనస్ సమస్యలు ఎదుర్కొనేవారు కాలుష్యానికి గురికావడాన్ని తగ్గించుకోవాలి. ముక్కు నిరంతరం మూసుకుపోవడం, బుగ్గలు, కళ్ల చుట్టూ లేదా నుదుటి భాగంలో ఒత్తిడి, నొప్పి, తలనొప్పి, గొంతులోకి ముక్కు స్రావాలు చేరడం, తరచూ గొంతు సవరించుకోవాల్సి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముక్కు ద్వారా సౌకర్యంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఈ సమస్యలు నిద్రకు, రోజువారీ పనులకు ఆటంకం కలిగిస్తాయి.

తగినంత నీరు తాగితే..

సైనస్ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించవచ్చు. తగినంత నీరు తాగడం వల్ల ముక్కులోని శ్లేష్మం పలుచగా ఉండి సులభంగా బయటకు వెళ్లేందుకు సహాయపడుతుంది. ఇంట్లో గాలి మరీ పొడిగా ఉంటే హ్యూమిడిఫయర్ ఉపయోగించవచ్చు. సెలైన్ నాసల్ స్ప్రేలు లేదా ముక్కును శుభ్రం చేసే సెలైన్ ద్రావణాలు వాడడం వల్ల దుమ్ము, అలర్జీ కారకాలు, కాలుష్య పదార్థాలు తొలగించేందుకు సహాయపడతాయి. బెడ్‌షీట్లు, కార్పెట్లు, కర్టెన్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం ద్వారా ఇంట్లో పేరుకుపోయే అలర్జీ కారకాలను తగ్గించవచ్చు. కాలుష్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో బయట ఎక్కువసేపు గడపకుండా ఉండడం మంచిది. ముక్కు దిబ్బడ తగ్గించే స్ప్రేలను వైద్యులు లేదా ఉత్పత్తిపై సూచించిన వ్యవధి కంటే ఎక్కువకాలం ఉపయోగించకూడదు. ఎక్కువకాలం వాడితే కొన్నిసార్లు దిబ్బడ మరింత పెరిగే అవకాశం ఉంటుంది. తుమ్మును బలవంతంగా ఆపుకోవడం కూడా మంచిది కాదు. ముక్కు, చెవులు, సైనస్ భాగాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంటుంది.

ఈ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి..

లక్షణాలు పది రోజులకు మించి కొనసాగినా, తరచూ సైనస్ సమస్యలు తిరిగి వస్తున్నా, ముఖంలో తీవ్రమైన నొప్పి లేదా ఒత్తిడి ఉన్నా వైద్యులను సంప్రదించాలి. నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించేంతగా లక్షణాలు పెరిగినా, ఇంట్లో తీసుకునే జాగ్రత్తలతో తగ్గకపోయినా వైద్య పరీక్షలు అవసరం. సమస్యకు అసలు కారణం ఏమిటో ముందుగానే గుర్తిస్తే తగిన చికిత్స అందించడం సులభమవుతుంది. చలికాలంలో వచ్చే ప్రతి ముక్కు దిబ్బడను సాధారణ జలుబుగా భావించకుండా, లక్షణాలు ఎంతకాలం కొనసాగుతున్నాయి, ఏ పరిస్థితుల్లో పెరుగుతున్నాయి అనే విషయాలను గమనించాలి. ముఖ్యంగా పొగమంచు, దుమ్ము, పొడి గాలి వల్ల ఇబ్బంది పెరుగుతున్నవారు వాటికి గురికావడాన్ని తగ్గించుకోవడం ద్వారా సైనస్ సమస్యలను కొంతవరకు నియంత్రించుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

స్వీట్లు, మసాలా ఆహారాలు కొవ్వులు తిన్నాక కడుపునొప్పి వస్తుందా అయితే జాగ్రత్త ఎందుకంటే



పండుగలు, వేడుకల సమయంలో నూనెలో వేయించిన పదార్థాలు, మసాలా కూరలు, స్వీట్లు వంటి రకరకాల ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం సాధారణం. ఇలాంటి విందు తర్వాత కడుపునొప్పి వస్తే చాలామంది అతిగా తినడం వల్లేనని భావిస్తారు. అయితే అకస్మాత్తుగా తీవ్రమైన కడుపునొప్పి రావడం, దాంతోపాటు వాంతులు, జ్వరం లేదా పొత్తికడుపు ఉబ్బరం కనిపించడం సాధారణ జీర్ణ సమస్య కాదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇవి శస్త్రచికిత్స అవసరమయ్యే అత్యవసర పరిస్థితులకు సంకేతాలు అయ్యే వీలు ఉంటుంది. నొప్పి ఎక్కడ మొదలైంది, ఎటువైపు వ్యాపిస్తోంది అనే విషయాలు సమస్యను గుర్తించడంలో వైద్యులకు సహాయపడతాయి.

కొవ్వు పదార్థాలను అధికంగా తింటే..

కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకున్న తర్వాత పిత్తాశయంలో రాళ్లు ఉన్నవారికి తీవ్రమైన నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. పిత్తాశయం ఆహారంలోని కొవ్వును జీర్ణం చేయడానికి అవసరమైన పిత్తరసాన్ని నిల్వ చేస్తుంది. అందులో కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు గట్టిపడి రాళ్లుగా ఏర్పడతాయి. ఈ రాళ్లలో ఏదైనా పిత్తరసం బయటకు వెళ్లే మార్గాన్ని అడ్డుకుంటే కుడివైపు పక్కటెముకల కింద లేదా పొత్తికడుపు పైభాగంలో నొప్పి మొదలవుతుంది. ఈ నొప్పి వెన్ను లేదా కుడి భుజం వైపు వ్యాపించి కొన్ని గంటలపాటు ఉంటుంది. వికారం, వాంతులు కూడా వస్తాయి. పిత్తాశయంలో వాపు ఏర్పడితే దాన్ని తీవ్రమైన పిత్తాశయ వాపు అంటారు. ఇలాంటి సందర్భాల్లో ఆసుపత్రిలో చికిత్సతోపాటు పిత్తాశయాన్ని తొలగించే శస్త్రచికిత్స అవసరమవుతుంది. అలాగే పిత్తాశయ రాళ్లు లేదా అధికంగా మద్యం తీసుకోవడం వల్ల క్లోమగ్రంథిలో వాపు వచ్చే వీలు ఉంటుంది. దీనివల్ల పొత్తికడుపు పైభాగంలో తీవ్రమైన నొప్పి వచ్చి వెన్ను వరకు వ్యాపిస్తుంది. వాంతులు, జ్వరం, గుండె వేగంగా కొట్టుకోవడం కూడా కనిపిస్తాయి. తీవ్రమైన సందర్భాల్లో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సహా ఇతర అవయవాలపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది.

అపెండిసైటిస్ అయితే..

అపెండిసైటిస్ సమస్యలో మొదట నాభి చుట్టూ నొప్పి మొదలై క్రమంగా పొత్తికడుపు కుడి దిగువ భాగానికి చేరుతుంది. నడిచినప్పుడు, దగ్గినప్పుడు లేదా కదిలినప్పుడు నొప్పి పెరుగుతుంది. ఆకలి తగ్గడం, వికారం, వాంతులు, జ్వరం కూడా ఉంటాయి. సాధారణంగా అపెండిక్స్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సి ఉంటుంది. అది పగిలితే ఇన్ఫెక్షన్ పొత్తికడుపు అంతటా వ్యాపించి ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. పేగుల్లో అడ్డంకి ఏర్పడినప్పుడు నొప్పి అలలుగా రావడం, పొత్తికడుపు ఉబ్బడం, వాంతులు, మలం లేదా గ్యాస్ బయటకు రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గతంలో పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకోవడం, హెర్నియా లేదా కణితులు ఉండడం దీనికి కారణాలు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. పేగులకు రక్తప్రసరణ తగ్గి వాటి గోడలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంటుంది. అలాగే కడుపు లేదా పేగుల్లోని పుండు రంధ్రం పడితే అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి, పొత్తికడుపు బిగుసుకుపోవడం, తాకితే నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. జీర్ణరసాలు పొత్తికడుపులోకి చేరడం వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర శస్త్రచికిత్స, యాంటీబయాటిక్ మందులు అవసరమవుతాయి.

వైద్య పరీక్షల్లో తెలుస్తాయి..

ఆసుపత్రికి చేరుకున్న తర్వాత వైద్యులు నొప్పి ఎప్పుడు మొదలైంది, ఎక్కడ ఎక్కువగా ఉంది, ఎలా మారుతోంది అనే వివరాలను తెలుసుకుంటారు. గతంలో పొత్తికడుపు శస్త్రచికిత్సలు, పిత్తాశయ రాళ్లు, వాడుతున్న మందులు, ఇతర ఆరోగ్య సమస్యల గురించి కూడా అడుగుతారు. రక్తపరీక్షల ద్వారా ఇన్ఫెక్షన్, వాపు, క్లోమగ్రంథి పనితీరు, కాలేయ పనితీరులో మార్పులను గుర్తిస్తారు. అల్ట్రాసౌండ్ ద్వారా పిత్తాశయ రాళ్లు, వాపును తెలుసుకోవచ్చు. అపెండిసైటిస్, పేగుల్లో అడ్డంకి లేదా పుండు పడినట్లు అనుమానం ఉంటే సీటీ స్కాన్ ఉపయోగపడుతుంది. రోగి పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయిస్తారు. పిత్తాశయం, అపెండిక్స్ తొలగింపు వంటి కొన్ని శస్త్రచికిత్సలను చిన్న కోతల ద్వారా కెమెరా, ప్రత్యేక పరికరాలతో చేసే విధానం ద్వారా నిర్వహిస్తారు. కొన్ని క్లిష్టమైన సందర్భాల్లో రోబో సహాయక శస్త్రచికిత్సను కూడా ఎంచుకోవచ్చు.

ఈ వ్యాధులు ఉంటే జాగ్రత్త..

మధుమేహం, అధిక బరువు, పిత్తాశయ రాళ్ల చరిత్ర ఉన్నవారు కొత్తగా వచ్చే కడుపునొప్పిని నిర్లక్ష్యం చేయకూడదు. తీవ్రమైన లేదా పెరుగుతున్న నొప్పి, పదేపదే వాంతులు, జ్వరం, కామెర్లు, తలతిరగడం, పొత్తికడుపు బిగుసుకుపోవడం లేదా ఉబ్బరం, మలం లేదా గ్యాస్ బయటకు రాకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఆమ్లత్వానికి మందులు లేదా నొప్పి నివారణ ట్యాబ్లెట్లను వేసుకుని ఇంట్లోనే ఉండిపోకూడదు. పండుగ విందు తర్వాత స్వల్ప జీర్ణ సమస్యలు వస్తాయి. కానీ తీవ్రమైన కడుపునొప్పిని మాత్రం సాధారణ సమస్యగా భావించకూడదని నిపుణులు చెబుతున్నారు.

చలికాలంలో కళ్లలో ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త వైద్య పరీక్షలు చేయించాల్సిందే ఎందుకంటే



చలికాలంలో వాయు కాలుష్యం, పొగమంచు పెరిగే సమయంలో చాలామందికి కళ్లలో మంట, నీరు కారడం, ఏదో ఇసుక పడినట్లు గరగరగా అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. చాలామంది వీటిని కాలుష్యం వల్ల కలిగే సాధారణ ఇబ్బందులుగా భావించి పట్టించుకోరు. అయితే కొన్ని లక్షణాలు తీవ్రమైన సమస్యలకు సంకేతాలు అయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చూపులో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. వాయువుల ప్రభావం పడే అవకాశం..మన కళ్లు నేరుగా బయటి గాలికి తాకే అవయవాలు. కళ్ల ఉపరితలాన్ని రక్షించే కన్నీటి పొర చాలా సున్నితంగా ఉంటుంది. గాలిలో ఉండే సూక్ష్మ ధూళి కణాలు, పొగ, నైట్రోజన్ డయాక్సైడ్, ఓజోన్ వంటి కాలుష్య కారకాలు కళ్లపై పేరుకుపోయి చికాకు కలిగిస్తాయి. ఇవి అలర్జీని ప్రేరేపించడంతోపాటు కన్నీళ్లు త్వరగా ఆవిరయ్యేలా చేస్తాయి. దీనివల్ల కళ్లలో పొడిబారడం, వాపు, మంట ఏర్పడతాయి. కళ్లలో మంట, ఎర్రబడడం, దురద, నీరు కారడం, ఏదో వస్తువు ఉన్నట్లు అనిపించడం, కనురెప్పలు బరువుగా ఉండడం వంటివి సాధారణ లక్షణాలు. రెప్పలు ఆర్పిన తర్వాత తగ్గిపోయే స్వల్ప అస్పష్టత కూడా కనిపిస్తుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం కూడా ఉంటుంది. జాగ్రత్తలను పాటించాలి.. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి కళ్లను చేతులతో రుద్దకూడదు. బయట నుంచి ఇంటికి వచ్చిన తర్వాత ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. మూసుకున్న కనురెప్పలపై మాత్రమే శుభ్రమైన నీటిని చల్లుకోవాలి. కళ్లలోకి నేరుగా నీటిని చిమ్మకూడదు. వైద్యుల సూచనతో సంరక్షక పదార్థాలు లేని కందెన కంటి చుక్కలను ఉపయోగించాలి. దురద లేదా వేడిగా అనిపిస్తే మూసుకున్న కనురెప్పలపై కొద్దిసేపు చల్లని శుభ్రమైన వస్త్రాన్ని ఉంచుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు కళ్లద్దాలు లేదా చుట్టూ కప్పే సన్‌గ్లాసెస్ ధరించడం మంచిది. కాలుష్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో కాంటాక్ట్ లెన్స్‌లకు బదులుగా సాధారణ కళ్లద్దాలు వాడాలి. ఇంటి కిటికీలు మూసి ఉంచడం, గదిలో గాలి శుద్ధి చేసే పరికరాన్ని ఉపయోగించడం, తెరలను ఎక్కువసేపు చూసేటప్పుడు మధ్యమధ్యలో విరామం తీసుకోవడం కూడా ఉపయోగపడతాయి. వైద్య పరీక్షలు తప్పనిసరి.. కళ్ల ఎరుపును తాత్కాలికంగా తగ్గించే చుక్కలను, గతంలో వాడిన స్టెరాయిడ్ లేదా యాంటీబయాటిక్ కలిపిన కంటి మందులను వైద్యుల సలహా లేకుండా ఉపయోగించకూడదు. స్టెరాయిడ్ చుక్కల వల్ల కంటిలో ఒత్తిడి పెరిగి చూపు నాడి దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కొన్ని మందులు ఇన్ఫెక్షన్లను మరింత తీవ్రం చేస్తాయి. కాలుష్యం నుంచి దూరంగా ఉన్న తర్వాత సాధారణంగా ఒకటి రెండు రోజుల్లో ఇబ్బంది తగ్గాలి. అయితే తీవ్రమైన నొప్పి, చూపు మసకబారడం, వెలుతురు చూడలేకపోవడం, పసుపు లేదా ఆకుపచ్చ రంగులో చిక్కని స్రావం రావడం, ఒక కంటిలో ఎక్కువగా ఎరుపు కనిపించడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలి. రెండు మూడు రోజులైనా సమస్య తగ్గకపోయినా పరీక్ష చేయించుకోవాలి. కాంటాక్ట్ లెన్స్‌లు వాడేవారికి నొప్పి లేదా ఎరుపు వస్తే అదే రోజు వైద్య పరీక్ష అవసరం. వెలుతురు చుట్టూ వలయాలు కనిపించడం, తలనొప్పితోపాటు కంటి నొప్పి, వికారం రావడం కూడా కంటిలో ఒత్తిడి అకస్మాత్తుగా పెరిగే సంకేతాన్ని సూచించే అవకాశం ఉంటుంది. పిల్లలు, వృద్ధులు, కాంటాక్ట్ లెన్స్‌లు వాడేవారు, కళ్లు పొడిబారడం లేదా అలర్జీ సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. సాధారణ అసౌకర్యాన్ని పెద్దగా పట్టించుకోకపోయినా, చూపుపై ప్రభావం పడితే మాత్రం గాలి కాలుష్యం తగ్గే వరకు వేచి చూడకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

మన దేశంలో అత్యధిక బంగారు నిల్వలు ఉన్న రాష్ట్రం ఏదో తెలుసా? 90 శాతం అక్కడి నుంచే..



భారతదేశంలో బంగారం ధరలు పెరుగుతున్నాయి, పెట్టుబడిగానూ ప్రాముఖ్యత సంతరించుకుంది. బంగారం ఉత్పత్తిలో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది, దేశంలో తవ్విన బంగారంలో 99 శాతం అక్కడి నుంచే వస్తుంది. ముఖ్యంగా హుట్టి, కోలార్ గనులు ప్రసిద్ధి. అయితే, అత్యధిక బంగారు నిల్వలు మాత్రం బీహార్‌లోని జముయ్ జిల్లాలో ఉన్నాయి. ఈ రోజుల్లో బంగారం చాలా ఖరీదైనదిగా మారింది. ధర రోజురోజుకూ పెరుగుతోంది. భారతదేశంలో బంగారం ఆభరణాల రూపంలోనే కాదు, పెట్టుబడి మార్గంగా కూడా మారింది. అయితే బంగారానికి ఇంత డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అసలు ఏ రాష్ట్రంలో ఎక్కువ బంగారం ఉందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. బంగారు తవ్వకం, ఉత్పత్తి విషయానికి వస్తే కర్ణాటక రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో ఉంది. దేశంలో తవ్విన మొత్తం బంగారంలో 99 శాతం కర్ణాటక గనుల నుండే వస్తుంది. రాయచూర్ జిల్లాలోని హుట్టి బంగారు గనులు దేశంలోని పురాతనమైన, అత్యంత చురుకైన గనులలో ఒకటి. కర్ణాటకలోని కోలార్ బంగారు క్షేత్రం బంగారు ఉత్పత్తి పరంగా కూడా అత్యంత ప్రసిద్ధ గని. బంగారం ఉత్పత్తిలో కర్ణాటక అగ్రగామి రాష్ట్రం. కానీ అత్యధిక బంగారు నిల్వలు బీహార్ రాష్ట్రంలో ఉన్నాయి. బీహార్‌లోని, జిల్లాలో అత్యధిక బంగారు నిల్వలు ఉన్నాయని పరిశోధనలో వెల్లడైంది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం జముయ్ జిల్లాలో వేల టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. ఇక్కడ ఇంకా పెద్ద ఎత్తున మైనింగ్ ప్రారంభం కాలేదు. భారతదేశంలోని చాలా బంగారు గనులు భూగర్భంలో ఉన్నాయి. ఈ బంగారాన్ని నేలను తవ్వడం ద్వారా తీస్తారు.

బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్..!



ఆ టైమ్‌లో ఈ బ్యాంక్ UPI సర్వీస్ పని చేయదు..

డిజిటల్ చెల్లింపులు రోజువారీ జీవితంలో కీలకమయ్యాయి, ప్రజలు నగదు కంటే యాప్‌లపై ఆధారపడుతున్నారు. సిస్టమ్ అప్‌డేట్‌ల కోసం కొన్ని బ్యాంకులు తాత్కాలికంగా సేవలను నిలిపివేస్తాయి. తాజాగా, ఎణఖీజ బ్యాంక్ కూడా దాని సేవలకు ఈ నెల 7న అర్ధరాత్రి 12 నుండి 1.30 వరకు అంతరాయం ఉంటుందని ప్రకటించింది. బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్..! ఆ టైమ్‌లో ఈ బ్యాంక్ ఖూ× సర్వీస్ పని చేయదు.. డిజిటల్ పేమెంట్స్ ఇప్పుడు మన డైలీ లైఫ్‌లో భాగం అయిపోయాయి. దాదాపు స్మార్ట్‌ఫోన్, బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కూడా గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం, భీమ్ వంటి డిజిటల్ పేమెంట్ యాప్స్ వాడుతున్నారు. చాలా మంది చేతిలో నగదు ఉంచుకోవడం కంటే.. ఎక్కువగా వీటిపైనే ఆధారపడుతున్నారు. ఇప్పుడు ప్రతి చోటా కూడా డిజిటల్ పేమెంట్స్ యాక్సెప్ట్ చేస్తుండటంతో వీటి వాడకం విపరీతంగా పెరిగింది. ప్రజలు ఇంత ఎక్కువగా డిజిటల్ పేమెంట్స్‌పై ఆధారపడుతుండటంతో యూపీఐ సర్వీస్ కొద్ది సేపు పని చేయకపోయినా చాలా ఇబ్బంది పడుతుంటారు. కానీ, కొన్ని సార్లు సిస్టమ్ అప్డేట్స్ కోసం కొన్ని బ్యాంకులు తమ సర్వీస్‌ను నిలిపివేస్తుంటాయి. అయితే ఆ నిలిపివేత టైమ్‌తో ప్రజలకు తక్కువ ఇబ్బంది ఉండేలా చూసుకుంటారు. తాజాగా హెడ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా తన సిస్టమ్ ఎసన్నియల్ సర్వీస్ కోసం ఈ నెల 7న అర్ధరాత్రి 12 గంటల నుంచి 1.30 గంటల వరకు తమ బ్యాంక్ అకౌంట్‌తో లింక్ అయి ఉన్న యూపీఐ సేవలకు అంతరాయం కలుగుతుందని తెలిపింది. కస్టమర్లు ఈ విషయాన్ని గమనించాలంటూ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఐశ్వర్యంలో ఒకే ఒక్కడు.. ఇంత సంపద



ఓ వ్యక్తి వద్ద ఉండటం చరిత్రలో మొదటిసారి!

ఎలోన్ మస్క్ ప్రపంచంలోనే 800 బిలియన్ డాలర్ల సంపద కలిగిన మొదటి వ్యక్తిగా రికార్డు సృష్టించారు. స్పేస్‌ఎక్స్ ఖూ×ని కొనుగోలు చేయడంతో అతని నికర విలువ 852 బిలియన్ డాలర్ల చేరింది. ఈ విలీనం మస్క్ సంపదను గణనీయంగా పెంచింది, ాజుూఖవశను అతని అతిపెద్ద ఆస్తిగా మార్చింది. ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ సంపదలో కొత్త మైలురాయిని చేరుకున్నారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం 800 బిలియన్ డాలర్ల విలువైన మొదటి వ్యక్తి అయ్యాడు. అతని రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్ అతని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా కంపెనీ ఖూ×ని కొనుగోలు చేసిన తర్వాత ఈ రికార్డు వచ్చింది. ఈ విలీనం వల్ల మస్క్ సంపద 84 బిలియన్ డాలర్లు పెరిగి, 852 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఫోర్బ్స్ తెలిపింది.

అత్యంత విలువైన ఆస్తి

ఈ ఒప్పందానికి ముందు మస్క్ ాజుూఖవశలో దాదాపు 42 శాతం వాటాను కలిగి ఉన్నాడు. దీని విలువ 336 బిలియన్ డాలర్లు, ఖూ×లో 49 శాతం వాటాను కలిగి ఉన్నాడు, దీని విలువ 122 బిలియన్ డాలర్లు. కొనుగోలు తర్వాత మస్క్ సంయుక్త కంపెనీలో 43 శాతం వాటాను కలిగి ఉన్నాడు, ఇప్పుడు దీని విలువ 542 బిలియన్ డాలర్లు. ఇది ఇప్పటివరకు ాజుూఖవశను అతని అతిపెద్ద ఆస్తిగా చేస్తుంది. అతను టెస్లాలో 178 బిలియన్ డాలర్ల విలువైన 12 శాతం వాటాను కలిగి ఉన్నాడు, దానితో పాటు 124 బిలియన్ డాలర్ల స్టాక్ ఆప్షన్‌లను కూడా కలిగి ఉన్నాడు. ఈ సంఖ్యలలో నవంబర్‌లో టెస్లా వాటాదారులు ఆమోదించిన భారీ చెల్లింపు ప్యాకేజీ లేదు, టెస్లా కీలక పనితీరు లక్ష్యాలను సాధిస్తే చివరికి దీని విలువ 1 ట్రిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చు. మస్క్ కేవలం నాలుగు నెలల్లో నాలుగు ప్రధాన సంపద మైలురాళ్లను చేరుకున్నారు. అక్టోబర్‌లో అతను 500 బిలియన్ డాలర్ల విలువైన మొదటి వ్యక్తి అయ్యారు. డిసెంబర్ 15 నాటికి అతను 600 బిలియన్ డాలర్లకు చేరుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత 700 బిలియన్ డాలర్లను దాటాడు. ఖూ× కొనుగోలు, దానిని ాజుూఖవశలో విలీనం చేయడం వలన అతని నికర విలువ 800 బిలియన్ డాలర్లను దాటింది. ప్రపంచంలోనే రెండవ అత్యంత సంపన్నుడైన గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ కంటే మస్క్ వద్ద 578 బిలియన్ డాలర్లు ఎక్కువ ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ 281 బిలియన్ డాలర్లుగా అంచనా. దీని అర్థం మస్క్ చరిత్రలో 1 ట్రిలియన్ డాలర్ల నికర విలువను చేరుకున్న మొదటి వ్యక్తిగా అవతరించడానికి దగ్గరవుతున్నారు. ఇంతలో ాజుూఖవశ ఈ సంవత్సరం చివర్లో ఖూను

హైదరాబాద్ నుంచి ఈ నగరానికి వెళ్లే రైళ్లకు ఫుల్ డిమాండ్! వందే భారత్ కావాలంటున్న ప్రయాణికులు



హైదరాబాద్-ముంబై మార్గంలో రైళ్లకు అధిక డిమాండ్ ఉంది, 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ప్రయాణికులు వందే భారత్ సహా మరిన్ని సర్వీసులను కోరుతున్నారు. వందే భారత్ ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది, కానీ రోజువారీ నిర్వహణ సవాళ్లున్నాయి. వందే భారత్ స్లీపర్ రైళ్లు ఈ మార్గంలో ప్రయోజనకరంగా ఉండవచ్చు. హైదరాబాద్, ముంబై మధ్య నడిచే రెగ్యులర్ రైళ్లకు ఫుల్? ఉంది. ఈ మార్గంలో సర్వీసులు దాదాపు 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో మరిన్ని రైళ్లను ప్రవేశపెట్టాలని, అలాగే వందే భారత్ సర్వీస్?ను కూడా నడపాలని రెగ్యులర్?గా ఈ మార్గంలో ప్రయాణించేవారు రైల్వే అధికారులను పదే పదే కోరుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, ముంబైలను కలుపుతూ 11 రైళ్లు నడుస్తున్నాయి. వాటిలో ఐదు రోజువారీ సర్వీసులు ఉన్నాయి. వీటిలో మూడు ప్రయాణీకుల రైళ్లు, రెండు ప్రత్యక్ష రోజువారీ సర్వీసులు. ప్రస్తుత ప్రయాణ సమయం 12, 14 గంటల మధ్య ఉంటుందని సాధారణ ప్రయాణికులు తెలిపారు. వందే భారత్? రైలు ప్రవేశపెట్టడం వల్ల ప్రయాణ సమయం దాదాపు రెండు గంటలు తగ్గుతుందని, ఇది నిపుణులు, వ్యాపార ప్రయాణికులు, తరచుగా ప్రయాణించేవారికి ప్రయోజనం చేకూరుస్తుందని అంటున్నారు. హైదరాబాద్, నాగ్‌పూర్ మధ్య నడిచే వందే భారత్ సర్వీస్ ఏడున్నర గంటల్లో దాదాపు 580 కి.మీ. ప్రయాణిస్తుందని రైల్వే అధికారులు వివరించారు. అయితే ఒక ట్రిప్ పూర్తయిన తర్వాత స్వల్ప నిర్వహణ హాల్ట్‌లు అవసరమవుతాయి. 11 నుండి 12 గంటలకు పైగా పట్టే హైదరాబాద్-ముంబై వందే భారత్ సర్వీస్ రోజువారీ కార్యకలాపాలకు తగినది కాకపోవచ్చునని వారు గుర్తించారు. అయితే వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టడంతో రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వేకు అటువంటి సేవను కేటాయిస్తే ఈ ప్రతిపాదన ఆచరణీయంగా మారవచ్చు. హుస్సేన్?సాగర్ ఎక్స్?ప్రెస్, ముంబై ఎక్స్‌ప్రెస్ అనే రెండు ప్రత్యక్ష రోజువారీ రైళ్లు వేర్వేరు సమయాల్లో నడుస్తాయని, ఒకటి మధ్యాహ్నం బయలుదేరి మరొకటి మధ్యాహ్నం చేరుకుంటుందని ప్రయాణికులు తెలిపారు. ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు, కొత్త సర్వీస్?లను ప్రవేశపెట్టేటప్పుడు

పెళ్లైన జంటలకు గుడ్‌న్యూస్.. రానున్న బడ్జెట్‌లో ఒకే పన్ను విధానం! ప్రయోజనం ఏంటంటే..

కేంద్ర బడ్జెట్ 2026లో భార్యాభర్తలకు ఉమ్మడి పన్ను విధానం రావచ్చని ఆశలున్నాయి. ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న పన్ను విధానం బదులు, ఇద్దరి ఆదాయాన్ని కలిపి ఒకే పన్ను స్లాబ్‌లో పరిగణించడం ద్వారా మధ్యతరగతి వివాహిత జంటలకు గణనీయమైన పన్ను ఊరట లభిస్తుంది.ట్యాక్స్ పేయర్లుగా ఉన్న భార్యాభర్తలకు కేంద్ర బడ్జెట్ 2026లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? శుభవార్త చెప్పే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పన్ను విధానం భార్యాభర్తలను వేర్వేరు పన్ను చెల్లింపుదారులుగా పరిగణిస్తుంది. కానీ చాలా కుటుంబాలు ఇప్పటికీ ఒకే ఆదాయంపై ఆధారపడుతున్నాయి. ఇది అసమాన పన్ను భారాన్ని సృష్టిస్తుంది. ఈ విధానం గృహ బడ్జెట్‌లను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ వేర్వేరు పన్ను విధానం మార్చి, వివాహిత జంటకు ఒకే పన్ను విధానం తేవాలనే డిమాండ్ ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఉమ్మడి పన్ను విధానంలో భార్యాభర్తలిద్దరి ఆదాయాన్ని కలిపి ఉంచాలి. దీనికి ఇద్దరికీ చెల్లుబాటు అయ్యే పాన్‌లు ఉండాలి. ఈ వ్యవస్థలో డబుల్ మినహాయింపు పరిమితితో కొత్త పన్ను స్లాబ్‌లను ప్రవేశపెట్టడం కూడా ఉంది. ప్రతిపాదిత ఉమ్మడి పన్ను స్లాబ్ ప్రకారం.. రూ.8 లక్షల వరకు ఉమ్మడి ఆదాయంపై ఎటువంటి పన్ను ఉండదు. దీని తరువాత రూ.16 లక్షల వరకు 5 శాతం, రూ.24 లక్షల వరకు 10 శాతం, రూ.48 లక్షలకు పైగా 30 శాతం పన్ను రేటును సూచించవచ్చు. ఈ విధానం అమలైతే మధ్యతరగతి వివాహిత పన్ను చెల్లింపుదారులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుంది.



సర్‌ఛార్జ్‌లు..

సర్‌ఛార్జ్‌లకు సంబంధించి కూడా ముఖ్యమైన సూచనలు చేసింది. కుటుంబంలో ఒక్కరే సంపాదిస్తుంటే సర్‌ఛార్జ్ పరిమితిని రూ.50 లక్షల నుండి రూ.75 లక్షలకు పెంచాలని ప్రతిపాదిస్తున్నారు. అయితే ఉమ్మడి పన్ను కింద ఈ పరిమితిని రూ.1.5 కోట్లకు పెంచవచ్చు. ఇది అధిక ఆదాయ కుటుంబాలపై పన్ను భారాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఉమ్మడి పన్ను విధించాలనే సూచన కొత్తది కాదు. 2025 బడ్జెట్‌కు ముందే దీనిని ప్రతిపాదించింది, కానీ అప్పుడు దానిని ఆమోదించలేదు. ఇప్పుడు 2026 బడ్జెట్‌లో ఈ అంశంపై ప్రభుత్వం ఎలాంటి వైఖరి తీసుకుంటుందో చూడాలి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2026న కేంద్ర బడ్జెట్?ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి ఉమ్మడి పన్ను విధించడాన్ని ఆమోదించడం ద్వారా ప్రభుత్వం తమకు గణనీయమైన పన్ను ఉపశమనం ఇస్తుందా

కారు కొంటున్నారా తెలియక ఈ పొరపాటు చేస్తే జేబుకు చిల్లే!



సొంత కారు కొనుగోలు చేయడం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక పెద్ద కల. అయితే షోరూమ్?కి వెళ్ళినప్పుడు ఎదురయ్యే అతి పెద్ద ప్రశ్న ఆటోమేటిక్ కారు తీసుకోవాలా లేక మాన్యువల్ కారు తీసుకోవాలా? ఒకప్పుడు ఆటోమేటిక్ కార్లు అంటే కేవలం లగ్జరీ విభాగంలోనే ఉండవు అనుకునేవారు. కానీ, మారుతున్న టెక్నాలజీతో ఇప్పుడు బడ్జెట్ కార్లలోనూ ఆటోమేటిక్ గేర్ బాక్స్ అందుబాటులోకి వచ్చింది. డ్రైవింగ్ సౌలభ్యం నుండి మైలేజీ వరకు ఈ రెండింటి మధ్య ఉన్న కీలక వ్యత్యాసాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. డ్రైవింగ్ అనుభవం అనేది వ్యక్తిగత ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. కొందరికి గేర్లు మారుస్తూ కారును పూర్తిగా తమ నియంత్రణలో ఉంచుకోవడం ఇష్టమైతే, మరికొందరు ఎడమ కాలు చేతికి పని లేకుండా హాయిగా ప్రయాణించాలని కోరుకుంటారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లో పెరిగిపోతున్న ట్రాఫిక్ జామ్?ల దృష్ట్యా ఆటోమేటిక్ కార్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మరోవైపు, తక్కువ ఖర్చు ఎక్కువ నియంత్రణ కోరుకునే వారికి మాన్యువల్ కార్లే మొదటి ఛాయిస్. మరి ఈ రెండింటిలో ఏది మీ అవసరాలకు సరిపోతుందో ఇప్పుడు చూద్దాం.

ఆటోమేటిక్ కార్ల ప్రత్యేకత నగరాల్లో సౌకర్యం:

ఆటోమేటిక్ కార్ల ప్రధాన ప్లస్ పాయింట్ 'కంఫర్ట్'. నగరాల్లో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఉన్నప్పుడు క్లచ్ నొక్కడం, గేర్లు మార్చడం డ్రైవర్లను బాగా అలసట పరుస్తుంది. ఆటోమేటిక్ కార్లలో ఈ ఇబ్బంది ఉండదు. అంతేకాకుండా, గతంలో ఆటోమేటిక్ కార్లు తక్కువ మైలేజీ ఇస్తాయని పేరు ఉండేది, కానీ నేటి ఆధునిక ఖూమీ మరియు జఱు టెక్నాలజీలు మాన్యువల్ కార్లతో సమానమైన మైలేజీని అందిస్తున్నాయి. కేవలం సౌకర్యవంతమైన ప్రయాణానికి ప్రాధాన్యత ఇచ్చే వారికి ఆటోమేటిక్ కార్లు సరైన ఎంపిక.

మాన్యువల్ కార్ల పవర్ తక్కువ ఖర్చు నియంత్రణ:

మాన్యువల్ కార్లు ఇప్పటికీ డ్రైవింగ్ ప్రియుల ఫేవరెట్. హైవేలపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు లేదా ఓవర్?టేక్ చేసే సమయంలో గేర్లను మనకు నచ్చిన విధంగా నియంత్రించే సదుపాయం మాన్యువల్ కార్లలో ఉంటుంది. దీనివల్ల డ్రైవింగ్?లో ఒక రకమైన 'థ్రిల్' లభిస్తుంది. ఆర్థిక పరంగా చూస్తే, ఆటోమేటిక్ కార్లతో పోలిస్తే మాన్యువల్ కార్ల ధర తక్కువ. అలాగే వీటిని మెయింటైన్ చేయడం లేదా రిపేర్ చేయడం కూడా తక్కువ ఖర్చుతో కూడుకున్న పని. వాహనంపై పూర్తి కంట్రోల్ ఉండాలని కోరుకునే వారికి ఇది సరైన ఛాయిస్. మొత్తంమీద, మీరు ఎక్కువగా సిటీ ట్రాఫిక్?లో తిరుగుతుంటే డ్రైవింగ్ సులభంగా ఉండాలనుకుంటే ఆటోమేటిక్ కారు మంచిది. అలా కాకుండా, మీ ప్రయాణాలు ఎక్కువగా హైవేలపై ఉండి, బడ్జెట్ తక్కువలో కావాలనుకుంటే మాన్యువల్ కారును ఎంచుకోవచ్చు. మీ అవసరాలు, డ్రైవింగ్ స్టైల్ బడ్జెట్?ను బట్టి ఈ రెండింటిలో దేనికైనా ఓటు వేయవచ్చు.

వారెవ్వా.. ఫోన్‌పేలో రూ.5 లక్షల వరకు లోన్.. సింపుల్‌గా ఇలా చేస్తే నిమిషాల్లోనే డబ్బు



అకౌంట్లో జమ..

జేబులో చిల్లి గవ్వ లేదు.. అత్యవసరంగా డబ్బు కావాలి.. బ్యాంకుకు వెళ్తే డాక్యుమెంట్లు, షూరిటీలు అంటూ తిప్పుతున్నారు.. ఇలాంటి టెన్షన్‌లో ఉన్నారా.. అయితే మీకు శుభవార్త. మనం రోజూ వాడే ఫోన్‌పే ఇప్పుడు మీకు అండగా నిలుస్తోంది. ఎలాంటి తాకట్టు లేకుండా కేవలం మీ మొబైల్ నుంచే రూ.5 లక్షల వరకు లోన్ పొందే అద్భుతమైన అవకాశం ఉంది. ఎలా అంటే. ప్రస్తుతం మనకు ఏ అవసరం వచ్చినా టక్కున గుర్తొచ్చేది లోన్. గతంలో మాదిరి లోన్ కావాలంటే బ్యాంకులకు వెళ్లాల్సిన పనిలేదు. చేతిలో ఫోన్ ఉంటే చాలు. నిమిషాల్లో డబ్బు అకౌంట్‌లోకి వస్తుంది. డిజిటల్ చెల్లింపుల్లో సంచలనం సృష్టించిన ఫోన్?పే ఇప్పుడు సామాన్యులకు లోన్స్ ఇవ్వడంలోనూ ముందుంటుంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వివిధ బ్యాంకులు, చీదీళీజలతో జతకట్టి తక్షణ లోన్స్ అందిస్తోంది. మీ క్రెడిట్ ప్రొఫైల్?ను బట్టి రూ. 10,000 నుండి గరిష్టంగా రూ. 5 లక్షల వరకు పొందవచ్చు. ఇవి అన్?సెక్యూర్డ్ రుణాలు, కాబట్టి ఎలాంటి ఆస్తి లేదా బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పనిలేదు.

72 గంటల్లోనే..

మీ దరఖాస్తు ఆమోదం పొందిన 72 గంటల్లోపు డబ్బు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. మీ సౌలభ్యాన్ని బట్టి 12 నెలల నుండి 60 నెలల వరకు గడువును ఎంచుకోవచ్చు. ఏటా 11.30శాతం నుండి 35శాతం వరకు ఉంటాయి. 21 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు దీనికి అప్లై చేసుకోవచ్చు. నెలవారీ ఆదాయం కనీసం రూ.15,000 ఉండాలి. సిబిల్ స్కోర్ 650 కంటే ఎక్కువగా ఉంటే లోన్ వచ్చే అవకాశం ఉంటుంది.

కావాల్సిన డాక్యుమెంట్స్

ఈ ప్రక్రియ అంతా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 6 నెలల బ్యాంక్ స్టేట్?మెంట్, శాలరీ స్లిప్స్ సిద్ధంగా ఉంటే సరిపోతుంది.

దరఖాస్తు విధానం:

ఫోన్‌పే యాప్ ఓపెన్ చేసి విభాగంలోకి వెళ్లండి. మీ వ్యక్తిగత వివరాలు అందించి అర్హతను చెక్ చేసుకోండి. లోన్ మొత్తం, కాలపరిమితిని ఎంచుకుని అవసరమైన పత్రాలను అప్?లోడ్ చేయండి. ఫోన్‌పేలో ప్రాసెసింగ్ ఫీజు, వివరాలు అన్నీ ముందే స్పష్టంగా కనిపిస్తాయి. కాబట్టి ఎలాంటి హిడెన్ ఛార్జీలు ఉండవు. సకాలంలో ఈఎంఐలు చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరిన్ని పెద్ద లోన్స్ సులభంగా పొందే అవకాశం ఉంటుంది. అత్యవసర వైద్య ఖర్చులు లేదా చిన్న వ్యాపార అవసరాలకు ఇది ఒక సురక్షితమైన మార్గం.

అనిరుధ్ పై ఓ రేంజిలో పొగడ్తల వర్షం కురిపించిన అల్లు అర్జున్



టైమ్ 100 నెక్ట్స్ ఇండియా 2026 జాబితాలో నిలిచిన అనిరుధ్ రవిచందర్ అనిరుధ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ తరానికి ఇయనొక నిజమైన పాప్ స్టార్ అంటూ ఐస్క్రీ ప్రశంస భాషలు సరిహద్దులు దాటి ప్రపంచాన్ని మెప్పిస్తున్న అనిరుధ్ సంగీతం అనిరుధ్ పీరాభిహసుల జాబితాలో తానే ముందుంటానన్న అల్లు అర్జున్ ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక 'టైమ్' మ్యాగజైన్ ప్రకటించిన 'టైమ్ 100 నెక్ట్స్ ఇండియా 2026' జాబితాలో సంగీత విభాగంలో ఆయన చోటు దక్కించుకున్నారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో ఇంతటి ఘనత సాధించిన అనిరుధ్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో టాలీవుడ్ స్టార్ హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనిరుధ్ సాధించిన ఈ విజయంపై అల్లు అర్జున్ స్పందిస్తూ ప్రశంసల పర్వం కురిపించారు. అనిరుధ్‌ను ఒక 'మ్యూజికల్ జీనియస్'గా అభివర్ణించిన ఐస్క్రీ, ఈ తరానికి ఇయనే "నిజమైన పాప్ స్టార్" అని కొనియాడారు. అనిరుధ్ కెరీర్ ప్రారంభం నుంచే ఆయన సంగీత ప్రయాణాన్ని తాను గమనిస్తున్నానని పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో అనిరుధ్ ఒంటిచేత్తో తమిళ సినీ సంగీత స్థాయిని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని అల్లు అర్జున్ ప్రశంసించారు. అనిరుధ్ అందించే సంగీతం భాషలు, సంస్కృతులు, సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోందని ఐస్క్రీ పేర్కొన్నారు. 'విక్రమ్' సినిమా నుంచి మొదలుకొని 'జైలర్ 2' వరకు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు బహుభాషా చిత్రాలను బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాలుగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అనిరుధ్ అభిమానుల జాబితాలో తానే అందరికంటే ముందు వరుసలో ఉంటానంటూ అల్లు అర్జున్ సరదాగా వ్యాఖ్యానించారు. ఇటీవల కావ్య మారన్‌ను వివాహం చేసుకుని వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన అనిరుధ్, కెరీర్ పరంగా ఇంతటి ఘనమైన అంతర్జాతీయ గుర్తింపు సాధించడం విశేషం. భారతీయ సినీ సంగీతాన్ని గ్లోబల్ వేదికపై సగర్వంగా నిలబెట్టిన అనిరుధ్‌పై చిత్ర పరిశ్రమ ప్రముఖులు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



శర్వానంద్ 'భోగి' కొత్త విడుదల తేదీ ఫిక్స్.. మాస్ జాతర పక్కా!

నవంబర్ 27న 'భోగి' ప్రపంచవ్యాప్త విడుదల సంపత్ నంది దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల నేపథ్యంలో కథ శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి నాలుగు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ శర్వానంద్ కథానాయకుడిగా, మాస్ చిత్రాల దర్శకుడు సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి' విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ గురువారం అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ఈ సినిమాను నవంబర్ 12నే విడుదల చేయాలని చిత్రబృందం మొదట భావించింది. అయితే, కొన్ని అనివార్య కారణాలు, నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల విడుదల వాయిదా పడింది. ఆ సమయంలో మేకర్స్ స్పందిస్తూ.. ప్రేక్షకులకు వెండితెరపై అద్భుతమైన అనుభూతిని పంచాలనే లక్ష్యంతో ఎంతో నిబద్ధతతో 'భోగి' చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. అలస్యమైనప్పటికీ ప్రేక్షకుల నిరీక్షణకు తగిన విధంగా సినిమా ఉంటుందని హామీ ఇచ్చారు. తాజాగా సినిమా విడుదల తేదీని నవంబర్ 27గా ఖరారు చేస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. వెండితెరపై అద్భుతమైన యాక్షన్, భావోద్వేగాలను అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. 1960ల ప్రారంభ కాలం నాటి నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఒక కల్పిత గ్రామం ఆధారంగా ఈ పై-వోల్టేజ్ పీరియాడిక్ యాక్షన్ డ్రామాను దర్శకుడు సంపత్ నంది రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇక కథానాయికలుగా అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి నటిస్తున్నారు. సాంకేతిక విభాగంలో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పనిచేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, కిశోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు చూస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



అనిరుధ్-కావ్యా లేటెస్ట్ ఫొటోలు.. చేతిలో చెయ్యేసి ర్యాంప్ వాక్!

అనిరుధ్-కావ్యా లేటెస్ట్ ఫొటోలు.. చేతిలో చెయ్యేసి ర్యాంప్ వాక్!

ఇటీవల గ్రీస్ వేదికగా జరిగిన అనిరుధ్, కావ్యా మారన్ వివాహం హాజరైన సూపర్ స్టార్ రజనీకాంత్, స్టాలిన్ కుటుంబ సభ్యులు తాజాగా పెళ్లి వేడుకకు సంబంధించిన కొత్త ఫొటోలను పంచుకున్న అనిరుధ్ కావ్య కోసం పాట పాడుతూ కనిపించిన సంగీత దర్శకుడు చెన్నైలో నవంబర్ 21న ఘనంగా జరగనున్న రిసెప్షన్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, ప్రముఖ వ్యాపారవేత్త కావ్యా మారన్ వివాహ బంధంలోకి అడుగుపెట్టడం తెలిసిందే. వీరిద్దరి వివాహం ఇటీవల గ్రీస్‌లో అత్యంత వైభవంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి వివాహ వేడుక శాస్త్రోక్తంగా ముగిసింది. ఈ ప్రత్యేక వేడుకకు సూపర్ స్టార్ రజనీకాంత్ తో పాటు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తమిళ సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ డెస్టినేషన్ వెడ్డింగ్ అందరి దృష్టినీ ఆకర్షించింది. తాజాగా అనిరుధ్ తన పెళ్లికి సంబంధించిన కొన్ని సరికొత్త ఫొటోలను పంచుకున్నారు. అందులో ఒక ఫొటోలో అనిరుధ్ కావ్యను ఎంతో ఆత్మీయంగా ఆలింగనం చేసుకోగా, కావ్య చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. మరో ఫొటోలో కావ్య కోసం అనిరుధ్ స్వయంగా మైక్ పట్టుకుని పాట పాడుతూ కనిపించడం విశేషం. ఇంకో ఫొటోలో నూతన దంపతులు ఇద్దరూ చేతిలో చేయి వేసి ర్యాంప్ వాక్ చేస్తూ కనిపించారు. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్షం కావడంతో అభిమానులు, నెటిజన్లు విపరీతంగా స్పందిస్తున్నారు. వారిద్దరి జోడీ ఎంతో చూడముచ్చటగా ఉందని, "క్యూట్ కపుల్" అంటూ నెటిజన్లు శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు. ఇక వీరి వివాహ రిసెప్షన్ వేడుకను నవంబర్ 21న చెన్నైలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

ఆకలేస్తే చిరంజీవి గారి ఇంటికెళ్లి భోజనం చేసేవాడిని: నాజర్ భావోద్వేగం



కెరీర్ తొలినాళ్ల కష్టాలను గుర్తుచేసుకున్న సీనియర్ నటుడు నాజర్ ఆకలేసిన రోజుల్లో చిరంజీవి ఇంట్లో భోజనం పెట్టారన్న నటుడు నటన నేర్చుకునేందుకు చెన్నైలో అదనపు పనులు చేశానని వ్యాఖ్య 'చంటి' షూటింగ్ సమయంలో హీరో వెంకటేష్ ఎంతో సాయం చేశారన్న నాజర్ సినీ పరిశ్రమలో విలక్షణ నటనతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటుడు నాజర్, తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టడానికి ముందు, ఆ తర్వాత అవకాశాల కోసం తిరుగుతున్న సమయంలో ఎన్నో ఆకలి రోజులను చూశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్లిష్ట సమయంలో మెగాస్టార్ చిరంజీవి కుటుంబం తనకు అందించిన మద్దతును ఆయన ఎంతో భావోద్వేగంతో పంచుకున్నారు. అవకాశాల కోసం చెన్నైలో ఎదురుచూస్తున్న రోజుల్లో భోజనానికి కూడా ఇబ్బంది పడిన సందర్భాలు ఎదురయ్యాయని నాజర్ వెల్లడించారు. అలాంటి సమయాల్లో తాను చిరంజీవి ఇంటికి వెళ్లి భోజనం చేసేవాడ్నని తెలిపారు. అప్పట్లో చిరంజీవి వరుస షూటింగులతో బిజీగా ఉండేవారని, తన స్నేహితుడి ద్వారా చిరంజీవి అర్ధాంగి సురేఖను సంప్రదించి, ఇంట్లో భోజనం ఉందో లేదో తెలుసుకునేవాడ్నని వివరించారు. భోజనం అందుబాటులో ఉందని తెలియగానే అక్కడికి వెళ్లి తిని వచ్చేవాడ్నని చెప్పారు. ఒక్కోసారి తాను వెళ్లి భోజనం చేసి వచ్చిన విషయం చిరంజీవికి తెలిసేది కాదని, ఆయన షూటింగులో ఎక్కడో ఉండేవారని తెలిపారు. వారి కుటుంబం తనకు చేసిన ఆ సాయం వెలకట్టలేనిదని నాజర్ పేర్కొన్నారు. నటన వైపు అడుగులు వేయడంలో తన తండ్రి ప్రోత్సాహం ఎంతో ఉందని నాజర్ తెలిపారు. తనలోని ప్రతిభను గుర్తించి సినీ రంగంలోకి వెళ్లమని తండ్రి సూచించారని చెప్పారు. ఆ తర్వాత చెన్నై చేరుకుని ఓ చిన్న ఉద్యోగంలో చేరారు. యాక్టింగ్ స్కూల్ ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో, ఆఫీస్ సమయం ముగిసిన తర్వాత అదనంగా చిన్న చిన్న పనులు చేస్తూ డబ్బు ఆదా చేసుకున్నారు. చిత్రపరిశ్రమలో ఒక నటుడిగా నిలదొక్కుకోవడానికి తనకు దాదాపు 15 ఏళ్ల సమయం పట్టిందని ఆయన వివరించారు. ఇక తెలుగు చిత్రపరిశ్రమలో తన అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన 'చంటి' సినిమాతో తాను టాలీవుడ్‌కు పరిచయమయ్యానని తెలిపారు. ఆ సమయంలో తనకు తెలుగు భాష అస్సలు రాదని, కానీ స్టార్ హీరో అయినప్పటికీ వెంకటేశ్ ఎంతో ఓపికగా ప్రతి డైలాగ్‌ను వివరించి, పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకునేలా ప్రోత్సహించారని చెప్పారు. కష్టకాలంలో చిరంజీవి, సురేఖ చూపిన దాతృత్వం.. అలాగే వెంకటేశ్ అందించిన సహకారం తన సినీ ప్రయాణంలో ఎప్పటికీ మరచిపోలేనిదని నాజర్ కృతజ్ఞతతో స్మరించుకున్నారు. ఎటువంటి గుర్తింపును ఆశించకుండా నిస్వార్థంగా చేసే సాయమే అత్యంత గొప్పదని ఆయన అన్నారు.

This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARAS WAMY TEMPLE kPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500072. Edtor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-221, ROAD NO.14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500076. PRGI REGD NO.: TGTEL26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.comCorporate Office: HIG 79, VNR RESIDANCY, VENKATARAMANA COLONY, KUKATPALLY, HYDERABAD, 500085